# విండీస్ విధ్వంసం



ధనాధన్‌కు పెట్టింది పేరైన టీ20 ప్రపంచకప్‌లో మాజీ చాంపియన్ వెస్టిండీస్ దుమ్మురేపింది. లీగ్ దశ గెలుపు జోరును కీలకమైన సూపర్-8లోనూ కొనసాగిస్తూ జింబాబ్వేను చిత్తుచేసింది. సోమవారం వాంఖడే వేదికగా జరిగిన పోరులో విండీస్ 107 పరుగుల తేడాతో జింబాబ్వేపై భారీ విజయం సాధించింది. పసలేని జింబాబ్వే బౌలింగ్‌ను ఉతికి ఆరేస్తూ హార్డ్‌హిట్టర్ షిమ్రాన్ హెట్‌మైర్(34 బంతుల్లో 85, 7ఫోర్లు, 7సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీకి తోడు రోవ్‌మన్ పావెల్(35 బంతుల్లో 59, 4ఫోర్లు, 4సిక్స్‌లు) సమయోచిత ఇన్నింగ్స్‌తో వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 254/6 రికార్డు స్కోరు నమోదు చేసింది. ఓవరాల్‌గా పొట్టి ప్రపంచకప్‌లో రెండో అత్యధిక టీమ్ స్కోరును విండీస్ దక్కించుకుంది. 54 పరుగులకే ఓపెనర్లు బ్రాండన్ కింగ్(9), షాయ్ హోప్(14) వికెట్లు కోల్పోయిన విండీస్‌ను హెట్‌మైర్, పావెల్ ఒడ్డున పడేశారు.


నిజామాబాద్
మంగళవారం
24.2.2026

సంపుటి : 16 సంచిక: 149
పేజీలు: 7 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్

# చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక


# తెలంగాణలో జనగణన నగారా

## మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల జాబితా సేకరణ



**తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన యంత్రాంగం సరికొత్త కసరత్తుకు సిద్ధమవుతోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణన-2027 ప్రక్రియను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ భారీ ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించారు.**

2027 ఫిబ్రవరిలో రెండో దశ జనగణన ప్రక్రియ

విధుల్లో పాల్గొననున్న 89 వేల మంది ఉద్యోగులు

కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నలతో ఎన్యుమరేషన్

త్వరలో గ్రేటర్ హైదరాబాద్, స్థానిక సంస్థల ఎన్నికలు

రైతు భరోసా, మహాలక్ష్మి పథకాలపై కీలక కసరత్తు

**చట్టం, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో జనాభా లెక్కల సేకరణను ఎక్కడా లోపాలు లేకుండా నిర్వహించాలని, ఇందుకు అవసరమైన యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు మంత్రులకు సమగ్రంగా వివరించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో తొలి విడత జనగణన ప్రక్రియలో భాగంగా ఇండ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్) చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం మే 11వ తేదీన ప్రారంభమై జూన్ 9వ తేదీ వరకు కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. దాదాపు నెల రోజుల పాటు సాగే ఈ తొలి దశలో ప్రతి గడపను తట్టి వివరాలను సేకరించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నివాస గృహాలు, వాటి స్థితిగతులు, కనీస వసతులకు సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని ఈ దశలో నిక్షిప్తం చేస్తారు. ఈ భారీ ఆపరేషన్ నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక నమూనాను రూపొందించింది. మొత్తం 34 ప్రశ్నలతో కూడిన ఈ ప్రశ్నావళి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను అంచనా వేయనున్నారు. ఇంటి యజమాని వివరాలు, ఇంట్లో ఉన్న సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులపై ఎన్యుమరేటర్లు సమాచారం సేకరిస్తారు. ఈ 34 ప్రశ్నలకు సంబంధించి ఇప్పటికే ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపట్టారు. సమాచార సేకరణలో పారదర్శకత పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది.

రాష్ట్రవ్యాప్తంగా సాగే ఈ జనగణన ప్రక్రియలో భారీ సంఖ్యలో ప్రభుత్వ యంత్రాంగం పాలుపంచుకోనుంది. ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు కలిపి మొత్తం 89 వేల మంది ఉద్యోగులు ఈ విధుల్లో నిమగ్నం కానున్నారు. వీరి శిక్షణ, క్షేత్రస్థాయి పర్యవేక్షణకు సంబంధించి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేశారు. ప్రతి జిల్లాలో కలెక్టర్ల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ సాగనుంది. సాంకేతికతను జోడించి డిజిటల్ పద్ధతుల్లో వీలైనంత త్వరగా గణాంకాలను నమోదు చేసేందుకు ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. తొలి దశ ముగిసిన అనంతరం రెండో దశ జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది అంటే 2027 ఫిబ్రవరిలో ప్రారంభం కానుంది. ఈ విడతలో జనాభా గణనను పూర్తిస్థాయిలో చేపడుతారు. వ్యక్తుల వివరాలు, విద్య, ఉపాధి, కుల మతాల వారీగా ఉన్న జనాభా వంటి కీలక సమాచారం ఈ దశలో సేకరిస్తారు. ఈ రెండు దశలు పూర్తయితేనే రాష్ట్ర సమగ్ర జనాభా చిత్రం స్పష్టమవుతుంది. తద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాల రూపకల్పనకు ఈ గణాంకాలు దిక్సూచిగా మారతాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో రాజకీయ వాతావరణం కూడా వేడెక్కుతోంది. జనగణనతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికలతో పాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై సర్కారు దృష్టి సారించింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ఎన్నికలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తోంది. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన కసరత్తు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించినట్లు తెలుస్తోంది. శాసనసభ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై కూడా ప్రభుత్వం ఒక అంచనాకు వచ్చింది. త్వరలోనే అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ఆర్థిక ముసాయిదాను ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తోంది. ఈ బడ్జెట్‌లో ప్రజాకర్షక పథకాలకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. బడ్జెట్ తేదీలపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకుంటూనే అభివృద్ధి, సంక్షేమ సమతుల్యతను కాపాడాలని కేబినెట్ ప్రాథమికంగా నిర్ణయించింది.

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న రైతు భరోసా పథకంపై మంత్రివర్గంలో ప్రత్యేక చర్చ జరిగింది. పెట్టుబడి సాయం పంపిణీలో అనుసరించాల్సిన పద్ధతులు, అర్హులైన రైతుల గుర్తింపుపై క్లారిటీ ఇచ్చే దిశగా అడుగులు పడుతున్నాయి. గతంలో ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా, నేరుగా రైతుల ఖాతాల్లోకే నగదు బదిలీ అయ్యేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేలా ఈ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనితో పాటు మహిళలకు ఎంతో ఆసక్తికరంగా మారిన మహాలక్ష్మి పథకం అమలు పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతోంది. ఈ పథకం కింద అందించే ఆర్థిక సాయంపై విధివిధానాలను ఖరారు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, నిజమైన పేద మహిళలకు ఈ పథకం అందాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకు సంబంధించి ఇవాళ అధికారికంగా ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర సర్కారు తలపెట్టిన ఈ భారీ కార్యక్రమాలు తెలంగాణ భవిష్యత్తును ప్రభావితం చేయనున్నాయి. అటు జనగణన, ఇటు సంక్షేమ పథకాల అమలుతో ప్రభుత్వం ఒకేసారి క్షేత్రస్థాయిలోకి వెళ్లేందుకు సిద్ధమైంది. పరిపాలనలో వేగం పెంచి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా మంత్రివర్గం ప్రణాళికలు రచిస్తోంది. ఈ నిర్ణయాలన్నీ సక్రమంగా అమలు జరిగితే రాబోయే రోజుల్లో రాష్ట్ర రూపురేఖల్లో గణనీయమైన మార్పులు వచ్చే అవకాశం ఉంది.


## బడ్జెట్ సమావేశాల తర్వాతే పరిషత్ ఎన్నికలు!

ఏప్రిల్ చివరి వారంలో జరిగే అవకాశం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశాన్ని మరోసారి పార్లమెంటులో లేవనెత్తుదాం

అసెంబ్లీ సమావేశాలు ముగియగానే కార్యాచరణ

రాష్ట్ర మంత్రివర్గ భేటీలో నిర్ణయం



**చట్టం, హైదరాబాద్:**

మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు బడ్జెట్ సమావేశాల తర్వాతే నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆలోపు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం మరోసారి ప్రయత్నించాలన్న నిర్ణయానికి వచ్చింది. ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తాలని నిర్ణయించింది. సచివాలయంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన భేటీ అయిన రాష్ట్ర మంత్రివర్గం.. పరిషత్ ఎన్నికలపైనా చర్చించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్ట పరంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాకే ఈ ఎన్నికలకు వెళ్లాలన్న అభిప్రాయానికి వచ్చింది. ఈ అంశంపై మరోసారి పార్లమెంటులో పోరాట కార్యాచరణను చేపట్టాలని నిర్ణయించింది. బీసీ రిజర్వేషన్లపై విపక్షాల అభిప్రాయాలనూ తీసుకొని కార్యాచరణ నిర్ణయించాలని మంత్రివర్గం తీర్మానించింది. అసెంబ్లీ సమావేశాలు ముగియగానే రాష్ట్ర క్యాబినెట్ సమావేశమై, కార్యాచరణను ఖరారు చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో పరిషత్ ఎన్నికలు ఏప్రిల్ చివరి వారం లేదా మే మొదటి వారంలో జరిగే అవకాశం ఉంటుంది.

**వరికి ప్రత్యామ్నాయంపై చైతన్యం కలిగిద్దాం**

రైతుల నుంచి సేకరించిన ధాన్యం నిల్వలు ప్రభుత్వం వద్ద పేరుకుపోతున్న నేపథ్యంలో ఈ అంశంపైనా చర్చ జరిగింది. ఈ పరిస్థితి అన్ని రాష్ట్రాల్లోనూ నెలకొని ఉందని అధికారులు సీఎం, మంత్రులకు వివరించారు. ఈ నేపథ్యంలో రైతులను వరికి ప్రత్యామ్నాయంగా ఇతర లాభసాటి పంటలకు మళ్లించాలన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే, ఇప్పటికిప్పుడు రైతులను ఇతర పంటలకు మళ్లించడం సాధ్యం కాదని, రానున్న వ్యవసాయ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటలకు మళ్లాల్సిన ఆవశ్యకతపై వారిలో చైతన్యం తీసుకురావాలని మంత్రివర్గ సభ్యులు నిర్ణయించారు. దీనికి సంబంధించి వివరాలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.

## నగదు రహిత వైద్యం

- ఈహెచ్ఎస్‌కు సర్కారు పచ్చజెండా.. కుటుంబసభ్యుల వివరాలతో
- ప్రతి ఉద్యోగికి, పింఛనుదారుకు హెల్త్ కార్డు
- 826 కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యం
- 1998కి పెరగనున్న ప్రొసీజర్స్.. 24.21లక్షల మందికి సేవలు
- ఉద్యోగుల నుంచి రూ.528 కోట్లు.. సర్కారు నుంచి అంతే జమ



**చట్టం, హైదరాబాద్:**

ఉద్యోగుల ఆరోగ్య పథకంలో భాగంగా వారికి నగదురహిత వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈమేరకు సోమవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో.. ఎంప్లాయీస్ క్యాష్‌లెస్ హెల్త్ స్కీమ్‌కు ఆమోదముద్ర వేసింది. రాబోయే శాసనసభ సమావేశాల్లో ఈహెచ్ఎస్‌కు సంబంధించిన వివరాలను అధికారికంగా ప్రకటించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈహెచ్ఎస్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 826 ప్రైవేటు ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్య సేవలందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే 7.14 లక్షల సర్కారీ ఉద్యోగులు, పింఛనర్ల వైద్యసేవలకు సంబంధించి ప్రత్యేక గుర్తింపు కార్డు ఇవ్వనున్నారు. పెన్షనర్లు, డిపెండెంట్స్‌తో కలిపి మొత్తం 24.21 లక్షల మందికి ఈ సేవలు అందనున్నాయి. అలాగే వైద్యసేవల ప్రొసీజర్ల సంఖ్యను కూడా పెంచనున్నారు. వైద్యసేవలందించే విషయంలో కార్పొరేట్, ఇతర ఎంప్యానెల్ ఆస్పత్రులతో సోమవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సచివాలయంలో సమావేశం అయ్యారు. ప్రభుత్వం త్వరలో తీసుకురానున్న నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలుపై చర్చించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ సర్కారు ప్రత్యేకంగా డిజిటల్ హెల్త్ ఎంప్లాయిస్ హెల్త్ కార్డు ఇవ్వనుంది. ఆ కార్డులో ఒక యూనిక్ నంబరు ఉంటుందని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. ఉద్యోగి హెల్త్ ఐడీ కార్డులో వారి కుటుంబ సభ్యుల వివరాలను కూడా నమోదు చేస్తారు. సర్కారీ గణాంకాల ప్రకారం ప్రస్తుతం రాష్ట్రంలో 7.14 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్స్ ఉన్నారు. ఈ ఐడీ కార్డుల వివరాలను ప్రభుత్వం 826 ప్రైవేటు నెట్‌వర్క్ ఆస్పత్రులకు అందిస్తుంది. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి/పెన్షనర్ ఆరోగ్యపరమైన అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ కార్డును తీసుకుని ఎంప్యానెల్ ఆస్పత్రులకు వెళితే వారు సదరు ఉద్యోగి ఐడీని తమ దగ్గర నమోదు చేస్తారు. దాంతో వారి పూర్తి వివరాలు వెంటనే తెలుస్తాయి. తక్షణమే చికిత్సను ప్రారంభిస్తారు. ఆ 826 ప్రైవేటు ఆస్పత్రుల్లో 652 దవాఖానాలు.. వైద్యవిద్య సంచాలకుల ఎంప్యానెల్ జాబితాలో ఉండగా, 174 హస్పిటల్స్ ఆరోగ్యశ్రీ ఎంప్యానెల్డ్ ఆస్పత్రుల జాబితాలో ఉన్నాయి.

## ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రమాద బీమా ధీమా

ప్రమాదంలో మరణిస్తే కోటీ ఇరవై లక్షల రూపాయలు

60 ఏళ్లలోపు సహజ మరణమైతే.. రూ.10 లక్షలు

ప్రీమియం కింద రూపాయి కూడా చెల్లించనక్కర్లేదు

మొత్తం 7.57 లక్షల మందికి దీంతో ప్రయోజనం

ఇప్పటికే సింగరేణి, ట్రాన్స్‌కో ఉద్యోగులకు అమలు

**చట్టం, హైదరాబాద్:**

దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ సర్కారు.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రమాద బీమా పథకం అమలు చేసేందుకు సిద్ధమైంది. ఉద్యోగి/పెన్షనర్ ప్రమాదంలో మరణిస్తే.. ఈ పథకం కింద వారి కుటుంబాలకు రూ.1.2 కోట్లు పరిహారంగా అందుతుంది. సహజ మరణమైతే..60 ఏళ్ల వరకూ ఉద్యోగులకు రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. ఇందుకుగాను ఉద్యోగులు ఒక్క రూపాయి ప్రీమియం కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. సర్కారు తొలుత సింగరేణి, ట్రాన్స్‌కో ఉద్యోగులకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది.





అక్కడ విజయవంతంగా అమలుకావడంతో.. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లందరికి అమలు చేసేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5.19 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులున్నారు. అలాగే, 2.38 లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. మొత్తం ఈ 7.57 లక్షల మందికీ ఈ ప్రమాద బీమా వర్తించనుంది. అటు ఉద్యోగులు, ఇటు ప్రభుత్వంపై ఎలాంటి భారం లేకుండా బ్యాంకర్ల ద్వారా ఈ బీమా అమలు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది.

## రాహుల్ ప్రధాని అయితేనే.. సామాజిక రుగ్మతల నిర్మూలన

- కాంగ్రెస్‌తోనే విప్లవాత్మక మార్పులు
- మా పార్టీని కనుమరుగు చేయాలని బీజేపీ కుట్ర: భట్టి విక్రమార్క

**చట్టం, వికారాబాద్:**

రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశంలోని సామాజిక రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధాన మంత్రిగా చేసే వరకూ రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పని చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా డీసీసీ అధ్యక్షులు కృషి చేయాలన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హరిత రిసార్ట్స్‌లో జరుగుతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరానికి సోమవారం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా "కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలి" అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష ఎక్కడ ఎదురైతే అక్కడ రాహుల్‌గాంధీ ప్రత్యక్షమవుతారన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వేముల రోహిత్ కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే.. రాహుల్‌గాంధీ నేరుగా



వర్సిటీకి చేరుకుని విద్యార్థులతో చర్చించి పోరాటం చేశారని చెప్పారు. దేశంలో విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని భట్టి విక్రమార్క ఆరోపించారు. స్వాతంత్ర్యం ముందు నుంచి దేశంలోని సామాజిక రుగ్మతల నిర్మూలన కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్‌ను దేశంలో లేకుండా చేసేందుకు కాంగ్రెస్ ముక్త్ భారత్ చేస్తామని, రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ అంటోందని అన్నారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవమని, తానూ కుల వివక్ష ఎదుర్కొన్నానని చెప్పారు.

## కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి!

### శనివారం ఫ్యాక్టరీలో రైలు ఇంజన్ ట్రయల్ రన్ సక్సెస్

### మార్చి 31 తర్వాత ప్రారంభించనున్న ప్రధాని మోదీ?

**చట్టం, కాజీపేట:**

హనుమకొండ జిల్లా కాజీపేట మండలం అయోధ్యపురం సమీపంలో నిర్మిస్తున్న కోచ్‌ఫ్యాక్టరీ నిర్మాణం చివరిదశకు చేరుకుంది. 90పనులు పూర్తయ్యాయి. ఎలక్ట్రికల్ ఇంజన్లు నడిపించేందుకు ఎలక్ట్రిక్ తీగల బిగింపుతోపాటు చిన్నచిన్న పనులు పూర్తయితే నిర్మాణం పూర్తయినట్లేనని రైల్వే అధికారులు అంటున్నారు. శనివారం ఆర్‌వీఎన్‌ఎల్ అధికారులు, రైల్వే అధికారులు ఇంజన్‌తో ఉన్న కోచ్‌ను రైల్వే పట్టాల పైకి ఎక్కించి ట్రయల్ రన్ నిర్వహించారు. ఇది విజయవంతమైంది. దీంతో అధికారులు కోచ్ ఫ్యాక్టరీని మార్చి31 తర్వాత ప్రారంభించడానికి చర్యలు చేపడుతున్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా ఫ్యాక్టరీ ప్రాంభోత్సవానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మామునూరు ఎయిర్‌ఫోర్టు పనులకు శంకుస్థాపన, టెక్స్‌టైల్ పార్క్ పనులు, కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం ఒకేసారి జరిగే అవకాశం ఉన్నట్లు చెప్తున్నారు. కాగా, కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ(ఐసీఎఫ్) పర్యవేక్షణలో రైలు బోగీలను తయారీ చేస్తుందని అధికారులు చెబుతున్నారు.



చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# 25 నుంచే ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



**చట్టం మెదక్ ప్రతినిధి :** ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరీక్షల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 25వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించాలని సూచించారు. ఈ సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 6,309 మంది, రెండవ సంవత్సరం పరీక్షలకు 6,025 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అన్ని కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు అమర్చి ఇంటర్ బోర్డు నుంచి పర్యవేక్షణ జరుగుతుందని చెప్పారు. పేపర్ లీకేజీ, మాల్ ప్రాక్టీస్ వంటి అక్రమాలకు ఎలాంటి అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తయ్యిన అనంతరం ప్రశ్నపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ వాహనంతో భద్రంగా పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కు తరలించాలని సూచించారు. విద్యార్థుల హాల్ టికెట్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పరీక్షా కేంద్రాల చిరునామాను సులభంగా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో ప్రతి హాల్‌లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, గోడ గడియారం తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, మెడికల్ కిట్, అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నగేష్, ఇంటర్ విద్యాధికారి మాధవి, ఇంటర్ పరీక్షల సిబ్బంది పాల్గొన్నారు.

# డిఫెన్స్ డ్రైవింగ్ పై ప్రత్యేక అవగాహన




**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని స్థానిక రైల్వే స్టేషన్ సమీపాన రవీంద్ర పూర్ కాలనీలో సోమవారం డిఫెన్స్ డ్రైవింగ్ లో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల భైంసా ఎస్పీ రాజేష్ మీనా ముధోల్ బాసర సీఐలు రవీందర్ నాయక్ కిరణ్ కుమార్ బాసర ఎస్సై నవనీత్ రెడ్డి నేతృత్వంలో రోడ్డు భద్రత అదేవిధంగా మద్యపాన నిషేధ విషయాలపై క్లుప్తంగా వివరించారు. ద్విచక్ర త్రి చక్ర వాహనదారులకు ప్రతి వాహనదారుడికి ఒరిజినల్ దురపత్రాలు కలిగి ఉండాలని అదేవిధంగా త్రి చక్ర వాహనదారులకు డ్రెస్సింగ్ కోడ్ తో పాటు వాహన పత్రాలు కలిగి ఉండాలని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ఒరిజినల్ ధ్రోపత్రాలతో ఉండాలని ప్రయాణించేటప్పుడు ఎలాంటి మత్తు పానీయాలు సేవించకుండా ప్రయాణంలో చరవాణితో మాట్లాడకుండా ప్రయాణం కొనసాగించాలని, అదేవిధంగా వాహనదారులు నిషేధిత గుట్కా మద్యం సేవించి ప్రయాణిస్తే జరమాలతో పాటు చట్ట పరమైన కఠిన జైలు శిక్షలు ఉంటాయని రోడ్డు భద్రత నియంత్రణతో పాటు ఎలాంటి ఓర్టెక్ చేయకుండా రోడ్డులో కలిగి ఉన్న సూచికాల మేరకు వాహనాలు నడపాలని నియంత్రణ తప్పకుండా గమ్యాన్ని ఇంటికి చేరేవరకు తక్కువ స్పీడ్ తో వాహనాలు నడపాలని అనేక విషయాలపై బాసర పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసర పోలీసులతో పాటు ఆటో డ్రైవర్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి భైంసా మునిసిపల్ చైర్మన్ పరామర్శ



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని ఇటీవల అనారోగ్యంతో మున్సిపల్ సిబ్బంది అయినటువంటి దుశ్యాంత్ మరణించగా, భైంసా మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి, బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రేయ మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా దుశాంత్ భైంసా మున్సిపాలిటీలో చైర్మన్ కమిషనర్ వాహన డ్రైవర్గా పనిచేస్తూ పట్టణంలో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తిగా అంతే కాకుండా శ్రీరామ క్రికెట్ టీం లో గతంలో అనిల్ కుంలే మాదిరిగా స్పిన్నర్ గా బౌలింగ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర లో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి ఈరోజు మాలో లేకపోవడంతో చాలా దుఃఖకరమైన విషయమని గత మధుర జ్ఞాపకాలు నెమరువేస్తూ ఏకంగా చైర్మన్ కూడా కన్నీటి పర్యంతం అయినారు విరి వెంట శ్రీనివాస్ కౌన్సిలర్ తో పాటు పలువురు కాలనీవాసులు ఉన్నారు.


# ఘనంగా ముగిసిన ఇలేగాం జాతర

**ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పటేల్**



**చట్టం, భైంసా :** భైంసా మండలం లోని ఇలేగాం గ్రామంలో సోమవారం బాపూజీ మహారాజ్ జాతర ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. అది, సోమవారాల్లో రెండు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరిగాయి. జాతర కు మహారాష్ట్ర తో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ బాపూజీ మహారాజ్ ఆలయం లో పూజలు నిర్వహించారు. సంస్టాన్ ఆధ్వర్యం లో ఎమ్మెల్యే ను ఘనంగా స్వాగతించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. జాతర లో వెలిసిన దుకాణాలు రంగుల రాట్నలతో జాతర కళ కొట్టొచ్చినట్లు ఆగుపడింది. రెండు రోజుల పాటు సంస్టాన్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఎమ్మెల్యే వెంట బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము, మాజీ ఎం. పి పి. రజాక్, బిజెపి మండల అధ్యక్షురాలు దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి, మహాగాం సర్పంచ్ రాకేష్, స్థానిక సర్పంచ్ సిరం రాజమణి శ్రీనివాస్, నాయకులు సిందే గంగప్రసాద్, లింగన్న, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ప్రముఖ పూజరులు బాబ్బ మహారాజ్, ప్రకాష్ బేలె, ప్రముఖ వైద్యులు సుధాకర్, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# సిఐ ఇంద్రసేనారెడ్డి పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్



**చట్టం రామగుండం :** మార్కాపురి తిలక్ అనే న్యాయవాదిపై జరిగిన దాడి ఘటనకు నిరసనగా గోదావరిఖని న్యాయవాదులు చేపట్టిన ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ నెల 10వ తేదీ రాత్రి ప్రారంభమైన నిరసన కార్యక్రమాలు 11వ తేదీ నుంచి నిరంతరంగా కొనసాగుతున్నట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి న్యాయవాదులపై అనుచిత పదజాలంతో వ్యాఖ్యానించడం అవమానకరమని, ఇది న్యాయవాదుల గౌరవానికి భంగం కలిగించే చర్య అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ గోదావరిఖని పట్టణ కమిటీ పేర్కొంది. సిఐ పై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని పట్టణ అధ్యక్షుడు ఆసంపల్లి రవి డిమాండ్ చేశారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ చేపట్టే ప్రతి ఆందోళన కార్యక్రమానికి పూర్తి మద్దతు, సహకారం అందిస్తామని యూనియన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. శైలజ, ఎరుకల ప్రదీప్ కుమార్, మహేందర్, శోభ, రేష్మ, సుజాత తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించండి.. క్షేమంగా ఇంటికి వెళ్ళండి... సిఐ బిక్షపతి



**చట్టం ధర్పల్లి:** రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని, ధర్పల్లి సిఐ బిక్షపతి వాహనదారులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు రోడ్డు భద్రత ప్రమాణాల పై పలు సూచనలు చేశారు. టూవీలర్ నడిపే వాళ్ళు హెల్మెట్ ధరించాలని, కారు నాడీపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఎడమ వైపునే ప్రయాణం చేయాలని, ఓవర్టిక్ చేసేటప్పుడు కుడివైపు నుంచి క్రాస్ చేయాలని సూచించారు. రోడ్లపై ప్రయాణించేటప్పుడు చేసే చిన్న తప్పు జీవితాంతం బాధపడాల్సి ఉంటుందన్నారు. రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా వాహనదారులో బాధ్యతను పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అయినా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

# పార్టీల పంచాయితీలకు జర్నలిస్టులను బలి చేస్తారా..?

- అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగాలి..
- టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ కేపి
- కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలిన షాద్ నగర్ జర్నలిస్టులు
- జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున హాజరైన జర్నలిస్టులు
- డిఆర్ఓ సంగీతకు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు
- జీవో సవరణ అయ్యేంతవరకు జిల్లా అక్రిడియేషన్ కమిటీ వేయొద్దని డిపిఆర్ఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ*
- జర్నలిస్టులకు సంఘీభావం తెలిపిన సిపిఐ నేత పానుగంటి పర్వతాలు

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:**




రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పంచాయతీల కు జర్నలిస్టులను బలి చేయొద్దు.. అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియను నిరంతరం చేపట్టాలి.. గుర్తింపు లేని జర్నలిజం ఎందుకు..? ఎవరిని ఇబ్బంది పెట్టేందుకు ఈ నిర్ణయం.. అంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపి) ప్రశ్నించారు. అక్రిడియేషన్ కార్డులలో కోత విధించడంపై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు శేరీబాయి గణేష్, సైదులు ఆధ్వర్యం లో చేపట్టిన కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు, కౌన్సిల్ సభ్యులు, సురేష్ ఎండి ఖాజా పాషా, జిల్లా నాయకులు సుదర్శన్, ఎలికట్ట శ్రీశైలం తదితరులు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉన్న ఒక్క గుర్తింపు కార్డును తొలగిస్తే ఇక వారికి ప్రయోజనం ఏముంటుందని? ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అర్హత లేని వారికి కార్డులు ఇవ్వమంటూ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు అర్హత ఉన్న వారిని సైతం పక్కన పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా 20 నుంచి 30 సంవత్సరాల పాటు పనిచేస్తున్న పాత్రికేయులు కూడా గందరగోళంలో పడ్డారని, తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి అర్హత ఉన్నవారికి అందజేయాలని కోరారు. లేదంటే ఊరుకునేది లేదని ఆందోళన మరింత పెద్దది అవుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఉన్న ప్రచండ యుద్ధాన్ని జర్నలిస్టులపై ప్రయోగించోదని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమస్యపై వెంటనే స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జీవోలు సవరించాలని లేదా రద్దు చేయాలని పాత విధానం ప్రకారమే అక్రీడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి డిఆర్ఓ సంగీతకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా నాయకులతోపాటు డిపిఆర్ఓ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా అక్రిడియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటుకు ముందే ప్రభుత్వ నిబంధనలు సవరణ జరగాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పనుగంటి పర్వతాలు తదితరులు పెద్ద ఎత్తున జర్నలిస్టులకు సంఘీభావం తెలియజేస్తూ అక్రిడేషన్ కార్డులను వెంటనే రాతగల జర్నలిస్టులకు మంజూరు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు.

**భారీగా తరలిన జర్నలిస్టులు..**

అక్రెడియేషన్ కార్డులపై ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనకు షాద్ నగర్ మంచి భారీ ఎత్తున జర్నలిస్టులు తరలారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు జర్నలిస్ట్ కేపీ, టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాహనాలలో ఆందోళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. షాద్ నగర్ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, ఎలికట్ట శ్రీశైలం, రంగనాథ్, బూర్గుల రమేష్, మల్చలం రమేష్, నరసింహారెడ్డి, రాకేష్, సాయినాథ్ రెడ్డి, జగన్, రవితేజ, రాకేష్, దర్శనం శంకర్, జగన్, ధరంపాల్ సింగ్, షకీల్, రియాజ్, ఆవుల రమేష్, సిటీ కేబుల్ శివ, సికె న్యూస్ శేఖర్, కేశంపేట విలేకరులు నరేందర్, భాస్కర్, రాజశేఖర్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**చట్టం రామాయంపేట :**




తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్, సిద్దిపేట జిల్లాలకు చెందిన అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో వినతి పత్రం సమర్పించారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. నిర్మాణ పనులపై వసూలు చేసే సెస్‌ను రెండు శాతం పెంచాలని, కార్మికుల ఇన్సూరెన్స్ పథకాలను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించే ఆలోచనను విరమించుకోవాలని వారు కోరారు. సహజ మరణానికి అందించే ఆర్థిక సహాయాన్ని రూ.5 లక్షలకు, ప్రసూతి కానుక సహాయాన్ని రూ.1 లక్షకు పెంచాలని, అలాగే వివాహ కానుకను కూడా రూ.1 లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలులో ఉన్న జీఓ నంబర్ 12ను సవరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న లేబర్ కార్డులకు వెంటనే ఆమోదం, రిన్యువల్ అప్డేట్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్మిక శాఖలో బిఓసి కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలిపారు. సంక్షేమ బోర్డుకు కార్మిక సంఘాల సభ్యులతో పాలక మండలిని నియమించాలని కూడా డిమాండ్ చేశారు. 2009 నుండి 2025 వరకు సభ్యత్వం పొందిన కార్మికులకు ఎఎల్ఓ నంబర్లు జారీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాంపేట మండలం గతంలో రామాయంపేట పరిధిలో ఉండగా, నూతన మండలం ఏర్పడిన తర్వాత మెదక్ పరిధిలో కలపడం సరికాదని, మళ్లీ రామాయంపేట పరిధిలోనే కొనసాగించాలని కోరారు. మెదక్ జిల్లాలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ద్వారా అనర్హులకు లేబర్ కార్డులు జారీ చేస్తున్నారనే ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అవి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల క్లెయిమ్‌లలో అనవసర అడ్డంకులు సృష్టించడం ఆపాలని, మీసేవ డేటా సమస్యల కారణంగా సంవత్సరం దాటిన పెండింగ్ క్లెయిమ్‌లను కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు దొంతి కేశవులు, ప్రధాన కార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్, అనుముల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మల్లఖంబ పోటీల్లో తృతీయ స్థానం సాధించిన రామ్ చరణ్‌కు అభినందనలు

**చట్టం: నారాయణరావుపేట :**



సీఎం కప్ రాష్ట్రస్థాయి మల్లఖంబ పోటీలు సరూర్‌నగర్ స్టేడియం లో ఈ నెల 20 నుండి 22 వరకు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో పలువురు ప్రతిభావంతులైన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో సిద్దిపేట జిల్లా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణరావుపేటకు చెందిన విద్యార్థి టి. రామ్ చరణ్ 'రోప్ ఈవెంట్' విభాగంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి బ్రాంజ్ మెడల్ సాధించాడు. తృతీయ స్థానం సాధించిన రామ్ చరణ్‌కు ప్రభుత్వం నుంచి రూ.10,000 నగదు బహుమతి అందించనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నరసింహ చారి విద్యార్థిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. చదువుతో పాటు క్రీడలు కూడా సమానంగా ముఖ్యమని, క్రీడల ద్వారా విద్యార్థులలో శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో విద్యార్థులు రాణించడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన విజయాలు సాధించేందుకు పాఠశాల కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తోట సతీష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, శ్రీనివాస్, జలంధర్, మనోహర్, ప్రభాకర్ రెడ్డి, స్వరూప తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ ఎల్లారెడ్డి, ఉపసర్పంచ్ నవీన్, గ్రామ పెద్దలు విద్యార్థిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :**

అణగారిన వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పరిశీలన నిమిత్తం వచ్చిన ఆయన ఇల్లందు రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబ్ మరియు అన్ని వర్గాల పేద ప్రజల అభ్యున్నతికి దేశంలో ఎక్కడా లేనివిధంగా పలు పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఇదేనని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన నిధులను వారికి కేటాయిస్తూ, కాలనీల్లోని యువత విద్యాభివృద్ధి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరుతో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం ద్వారా ఉన్నత విద్య కోసం విదేశాలకు పంపుతున్నట్లు తెలిపారు. ఆర్థికాభివృద్ధి దిశగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించేందుకు ప్రోత్సాహకాలు అందిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన వారికి న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ విద్య, ఆర్థిక, సామాజిక రంగాల్లో ముందుకు సాగాలని ఆయన కోరారు. అంతకుముందు జిల్లాకు చేరుకున్న చైర్మన్ గారికి మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ అధికారులు శ్రీనివాసరావు, దేశిరామ్ నాయక్ తదితరులు స్వాగతం పలికారు. పట్టణంలోని 17వ డివిజన్ ఇల్లందు రోడ్డు ఎస్సీ కాలనీని సందర్శించి, ప్రభుత్వ పరంగా అందించిన గృహాలను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇండ్లు, అంతర్గత రోడ్లు, కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# రామగుండం మేయర్, డిప్యూటీ మేయర్‌ను సన్మానించిన పద్మశాలి సేవా సంఘం



**చట్టం రామగుండం :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మన ప్రథమ పౌరుడు మహంకాళి స్వామి ని మరియు డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య ని 2వ డివిజన్ కార్పొరేటర్ వెంగల బాపుని, 47వ డివిజన్ కార్పొరేటర్ దాసరి సాంబామూర్తి ను ఘనంగా సన్మానించిన పద్మశాలి సేవా సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బండారి రాజమల్లు, ప్రధానకార్యదర్శి బూర్ల దామోదర్, గౌరవాధ్యక్షులు సిరిమల్లె జయరాములు, సలహాదారులు సిరిపురం నర్సయ్య, అనుమ సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు వంగ వీరస్వామి, మాజీ కోశాధికారి కొండి లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు కానుగంటి నారాయణ, దీకొండ సత్యనారాయణ, ఆడెపు రాజమౌళి, సిరిపురం రమేష్, గోలి నాగేశ్వర్ రావు, గడ్డము జానకిరాములు, జెల్ల రాజేందర్, ఆడెపు రవి, వేముల మోహనకృష్ణ, మహిళా సంఘం నాయకురాండ్లు ధౌటం శాంత, పోరాండ్ల శారద పోపా ప్రధానకార్యదర్శి ఆర్ ఎస్ మూర్తి యువజన సంఘము అధ్యక్షులు మాటేటి సతీష్, ప్రధాన కార్యదర్శి బొద్దుల వేణు, కోశాధికారి తాటికొండ రవీందర్ లు పాల్గొని విజయవంతం జేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తూ మీ శ్రేయోభిలాషి బూర్ల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ ధారవేణి సాయికుమార్



**చట్టం రామగుండం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఇసంపేట గ్రామం గ్రామంలోని మల్లన్న గుడి వద్ద నుండి ఊరి వరకు సిసి రోడ్డు పనులను సర్పంచ్ దారవేణి సాయికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయికుమార్ మాట్లాడుతూ... ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తున్నానని తెలియజేయడం జరిగింది. దీనిలో భాగంగానే గతంలో ఊర్లో ఉన్న భక్తులు మల్లన్న దేవుడికి దర్శించుకోవడానికి దారి సౌకర్యం లేక భక్తులు ఇబ్బంది పడడం చూసి మల్లన్న గుడి నుండి ఊరి వరకు సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని, రాబోయే కాలంలో కూడా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి మండలంలోని గొప్ప గ్రామంగా చెప్పుకునే విధంగా తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని గ్రామ సర్పంచ్ ధారవేణి సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధారవేణి సాయికుమార్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పూర్తి సౌకర్యాలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్



**చట్టం న్యూస్, భద్రాది కొత్తగూడెం ప్రతినిధి :** ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పాల్గొన్న కొప్పుల రవీందర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశముందని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా గదిలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు సక్రమంగా పనిచేసేలా చూడాలని, తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉంచాలని సూచించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయవద్దని, పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బందికి కూడా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. పరీక్షా సమయాల్లో ఆర్టీసీ బస్సులను విద్యార్థుల సౌలభ్యానికి అనుగుణంగా నడపాలని, ప్రైవేటు యాజమాన్యాలు కూడా విద్యార్థులను పరీక్షలకు దూరం చేసే చర్యలు తీసుకోరాదని హెచ్చరించారు. హాల్ టికెట్లు అందరికీ సమయానికి అందేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా, ఎవరికైనా పరీక్ష రాయడంలో ఇబ్బందులు తలెత్తినా, ఎస్ఎఫ్ఐ తరపున పరీక్షా కేంద్రాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు సాధించేందుకు ఈ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో కొప్పుల రవీందర్, సాయి, కిరణ్, సుమన్, చందు తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
మంగళవారం
24.2.2026


# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వికారాబాద్ పోలీసుల ప్రభంజనం

**15 పతకాలు సాధించి**
**జిల్లా గౌరవాన్ని చాటిన సిబ్బంది**

**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :**



సైబరాబాద్ వేదికగా ఇటీవల నిర్వహించిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ & స్పోర్ట్స్ మీట్ -2026 లో చార్మినార్ జోన్ తరపున పాల్గొన్న వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 15 పతకాలు సాధించారు. ఇందులో 1 బంగారు, 7 వెండి, 7 కాంస్య పతకాలు ఉన్నాయి. రాష్ట్ర స్థాయిలో జిల్లా ప్రతిష్టను చాటుతూ ఈ విజయాలు నమోదు కావడం విశేషం. ఈ సందర్భంగా విజేతలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటూనే క్రీడల్లో ప్రతిభ చూపడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో కె. స్వాతి హైజంప్‌లో బంగారు పతకం సాధించి జిల్లా గర్వకారణంగా నిలిచారు.

**వెండి పతక విజేతలు:**
బాడ్మింటన్ డబుల్స్‌లో డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, వెయిట్ లిఫ్టింగ్ (60 కేజీలు) లో కె. స్వాతి, ఆర్మ్ రెస్లింగ్ (100 కేజీలు) లో బి. నర్సింహులు, ఆర్మ్ రెస్లింగ్ (85 కేజీలు) లో మహేందర్, ఆర్మ్ రెస్లింగ్ (60 కేజీలు), టేక్వాండో (60 కేజీలు) లో శ్రీనివాస్, బాక్సింగ్ (65 కేజీలు) లో రెహమతుల్లా,

**కాంస్య పతక విజేతలు:**
ఆర్మ్ రెస్లింగ్ (65 కేజీలు) లో బి. కావ్య. ఆర్మ్ రెస్లింగ్ (55 కేజీలు) లో స్వాతి. వాటర్ స్పోర్ట్స్ (కనోయింగ్ 200 మీటర్లు) లో మన్సూర్, స్విమ్మింగ్ (100 మీటర్లు) లో రవీందర్, హ్యామర్ త్రో లో జె ఆనంద్, బాక్సింగ్ (70 కేజీలు) లో ప్రకాష్, మహిళల ఖోఖో జట్టు (మూడో స్థానం) ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ అధికారులకు వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం అవసరమని పేర్కొన్నారు. క్రీడలు జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపోటముల కంటే పాల్గొనడం ముఖ్యమని, ఈ విజయాలు చార్మినార్ జోన్ మరియు వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తామని, జాతీయ స్థాయిలో కూడా జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆర్ఐ డేవిడ్ విజయ్ కుమార్, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.

# బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**



**చట్టం ధర్పల్లి:** రాష్ట్రంలో బంజారాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం ధర్పల్లి మండల కేంద్రంలో సంత్ రామారావు మహారాజ్ జయంతి అయిదవ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. రామారావు మహారాజ్ విగ్రహానికి బంజారా మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు పాల్గొని ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, బంజారాల కోసం తాండల్లోకి రింతు రోడ్లను, ప్రతి మండల కేంద్రంలో బంజారా భవన్ లను అన్ని రకాల వసతులతో నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. బంజారాలకు ఎటువంటి సమస్యలున్న తనను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శాంత, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీఓ రాజేష్, జిల్లా నాయకులు తారాచంద్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు మంగిళ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు చిన్న బాలరాజ్, గ్రామ సర్పంచ్ సిహెచ్ శ్రీనివాస్, మంచి నాయక్ సిహెచ్. నరసయ్య ఎం. గంగారెడ్డి, చిన్నారెడ్డి, సక్రియ నాయక్, రెడ్యానాయక్, ఆయా గ్రామాల సర్పంచులు గిరిజన నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ధర్పల్లి సిఐ. భిక్షపతి, ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు.

# ప్రజలకు చేరువగా మండలంలో ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**నిజాంపేట్ మండల కేంద్రంలో.దరఖాస్తులు స్వీకరణ**



**చట్టం మెదక్ ప్రతినిధి :** ప్రజల దూర భారాన్ని, ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం నిజాంపేట్ మండలంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని, ప్రజలదూర భారాన్ని, ప్రయాణ బత్యాల్ని, సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిజాంపేట ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై... దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి, పరిష్కారం కాని వాటిని రాతపూర్వకంగా ఫిర్యాదుదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. భూ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కోర్టు పరిధిలో, పోలీసు పరిధిలో ఉన్న వాటిని సంబంధిత శాఖలకు పంపించాలన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి, వారం రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తీరవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. నేటి నిజాంపేట్ ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య అధికంగా ఉన్నందువల్ల వాటిని పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాతపూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ అది తూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజరవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజా రెడ్డి, మండల స్థాయి అధికారులు, రెవిన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# గోటి తలంబ్రాలలో రామకోటి రామరాజు కృషి అమోఘం

- **గజ్వేల్ కేంద్రంగా కోటి తలంబ్రాల దీక్షకు శ్రీకారం హర్షనీయం**
- **ఎన్ని కష్టాలు ఉన్న రామనామాన్ని నమ్మిన గొప్ప భక్తుడు**
- **ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి**

**చట్టం సిద్దిపేట(దుబ్బాక)**



: భద్రాచల రామయ్య కళ్యానానికి గోటి తలంబ్రాలు తెలంగాణ నుండి 4వ సారి అందించిస్తున్న శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి అభినందించారు. సోమవారం నాడు ప్రజ్ఞాపూర్ పార్థివేశ్వర స్వామి ఆలయంలో కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత 30 సంవత్సరాలనుండి చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అన్నారు. భద్రాచల దేవస్థానం నుండి వడ్లు తీసుకొచ్చి లక్షల మంది భక్తులచే రామనామ స్మరణ చేపిస్తూ ఓలిపించి భద్రాచల దేవస్థాన కల్యాణికి అందించే అదృష్టం మనందరికీ రామకోటి రామరాజు ద్వారా రావడం హర్షనీయం అన్నారు. గ్రామ, గ్రామాన గోటి తలంబ్రాలు భక్తితో ఓలిచి రామకోటి రామరాజుకు భక్తితో అందించె ఆనందం మాటలో చేప్పలేనిదన్నారు. గజ్వేల్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్ర వ్యాపంగా పంపిణి చేయడం మన గజ్వేల్ కె గర్వకారణం అన్నారు. ఎన్ని కష్టాలు ఉన్న రామనామమే ప్రాణం అని నమ్మిన గొప్ప భక్తుడు రామకోటి రామరాజె అన్నారు.సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ గోటి తలంబ్రాలు అందించిన ప్రతి భక్తునికి తిరిగి ముత్యాల తలంబ్రాలు బందించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాన్సిలర్స్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి, బొగ్గుల స్వప్న సురేష్, గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, నక్క సంతోషి రాములు గౌడ్, మన్నే రూప వెంకటేష్, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి, ఎర్రం శ్రీనివాస్, టెంటు నర్సింలు, భాస్కర్, నంగునూరి సత్యనారాయణ, దుబాకుంట మైత్రాములు, ఉప్పల మధు, మర్యాల శ్రీను, చిలుముల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేత

**స్థానిక పోలీసులు ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి**





**చట్టం రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి ఒకటో వార్డులోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారులు మున్సిపల్ కమిషనర్ ఏ.మారుతి ప్రసాద్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 200 మంది లబ్ధిదారులకు అందచేసి సుమారు 4 నెలలు గడుస్తున్నప్పటికీ ఏక్కడున్న సమస్యలు అక్కడే ఉండి పోవడంతో లబ్ధిదారు అ ఇండ్లలోకి వెళ్లలేకపోతున్నారు. ముఖ్యంగా అందులో నివాసం ఉండడానికి మంచినీరు, త్రాగునీరు సౌకర్యం లేదని, వాటికి సంబంధించి 4 కమర్షియల్ మీటర్లు, అంతర్గత సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆ ప్రాంతమంతా పిచ్చి మొక్కలు బాగా ఎపుగా పెరిగాయని వాటన్నిటిని తొలగించి శుభ్రం చేయాలని కమిషనర్ కి వివరించారు. మంజూరైన ఇండ్లలో లబ్ధిదారులు ఆ ఇండ్లలో ఎవరు లేక పోవడంతో అల్లరి మూకలు రెచ్చిపోయి ఇంటికి ఉన్న అద్దాలను పగల కొడుతున్నారని అంతేకాకుండా మందు బాబులకు అడ్డాగా మారిందని ఈ విషయంలో స్థానిక పోలీసులు రాత్రిపూట ప్రతేక నిఘా ఏర్పాటు ప్రభుత్వ ఆస్తులను రక్షించాలని కోరారు. వీలైనంత తొందరగా పైన ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ త్వరలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతాన్ని సందర్శించి కార్యచరణ చేపడతామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు దండు సదానందం, మేడపట్ల సతీష్, బిసా శ్రీనివాస్, కారుకూరి శ్రీనివాస్, మారపల్లి నరేష్, పటేల్ నర్సమ్మ, ఆకునూరి ఎల్లాబాయ్, దొంగరి మాధవి, గడ్డం ప్రభ, నల్ల సరిత, పాల్తి సౌజన్య, సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# కామారం గ్రామంలో పాత టైర్ల కంపెనీకి వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం

**సర్పంచ్ ఆధ్వర్యంలో**
**కలెక్టరేట్ వద్ద వినతి పత్రం**



**చట్టం రామాయంపేట :** మెదక్ జిల్లా శంకరంపేట (ఆర్) మండలం కామారం గ్రామంలో వాహనాల పాత టైర్ల నుండి ఆయిల్ మరియు పౌడర్ తయారీ కంపెనీ స్థాపనను తక్షణమే నిలిపివేయాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. కామారం గ్రామ సర్పంచ్ గడ్డం సుజాత ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్తులు మెదక్ కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకొని అదనపు కలెక్టర్ ఎం. నాగేష్‌కు వినతి పత్రం సమర్పించారు. గ్రామ పరిధిలో సర్వే నంబర్ 103లో వాహనాల పాత టైర్లను కరిగించి ఆయిల్, పౌడర్ తయారు చేసే యూనిట్ స్థాపనకు భూమిని చదును చేసి పునాదులు వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతిపాదిత స్థలానికి సమీపంలో రెండు చెరువులు ఉన్నాయని, ఈ కంపెనీ ప్రారంభమైతే పంట పొలాలకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. చేపల చెరువు సంపదకు ప్రమాదం ఏర్పడే అవకాశముందని, పక్షులు మరియు ఇతర జీవజాతులు నష్టపోతాయని, భూగర్భ జలాలు కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశముందని చెప్పారు. గతంలో ఇలాంటి కంపెనీ గ్రామ శివారులో పనిచేసి ఆరోగ్య మరియు పర్యావరణ సమస్యలు ఎదురైన విషయాన్ని గుర్తు చేశారు. గ్రామస్తులంతా ఈ కంపెనీ స్థాపనకు ఏకగ్రీవంగా వ్యతిరేకమని, సంబంధిత సంస్థ అనుమతులు ఉన్నాయని చెబుతూ భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించారు. ఈ అంశంపై తక్షణ విచారణ జరిపి, అనుమతులు ఉన్నట్లయితే వాటిని రద్దు చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని అధికారులను కోరారు. గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తక్షణమే చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ**
**సభ్యులు కలవేన శంకర్**

**చట్టం న్యూస్ రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీలో రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికలను అధికార బలంతో అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ పత్రికా ప్రకటనలో ధ్వజమెత్తారు. మెజార్టీ సభ్యుల బలం చూసి వణికిపోతున్న పాలకపక్షం, ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని వికృత క్రీడకు తెరలేపిందని ఆయన నిప్పులు చెరిగారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (కె)243 (యు) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్ణీత సమయానికి, పారదర్శకంగా జరగాలని స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారి చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ఫిబ్రవరి 16వ తేదీన పోలీసు జోక్యం పేరుతో ఎన్నికలను అర్థాంతరంగా నిలిపివేయడం, అడుగడుగునా ఆటంకాలు సృష్టించడం వెనుక ముమ్మాటికీ రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. కౌన్సిల్ హాల్లో అనవసరమైన విరామాలు తీసుకుంటూ సభ్యులను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నం చేయడం చట్టపరమైన ప్రశ్నలకు దారితీస్తుందని హెచ్చరించారు. అహ్మదాబాద్ మున్సిపల్ చట్టం 2006 నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను అధికారులు బేఖాతరు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో జాప్యం చేయరాదని, మెజార్టీ పరీక్షను కేవలం సభలోనే నిర్వహించాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసినప్పటికీ, ఇక్కడ పాలకుల కనుసన్నల్లో రాజ్యాంగ విరుద్ధమైన చర్యలు సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బయట ఒత్తిళ్లు ఉన్నా, గొడవలు జరుగుతున్నా ఎన్నికలను వాయిదా వేయడం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని స్పష్టం చేశారు. ఇటీవల బాల్క సుమన్‌పై పెట్టిన కేసులు, పీటీ వారెంట్లు జారీ చేయడం వంటివి కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యలేనని శంకర్ అభివర్ణించారు. అణచివేతతో ఉద్యమ గొంతుకలను నొక్కలేరని, ఇలాంటి బెదిరింపులకు భయపడకుండా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. క్యాతనపల్లి ప్రజల ఆశయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అనుమానాలకు తావులేకుండా తక్షణమే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**వారు చేసిన ప్రత్యేక డిమాండ్లు:**
చైర్‌పర్సన్ ఎన్నికను వీడియో రికార్డింగ్ సమక్షంలో తక్షణమే నిర్వహించాలి.మెజార్టీ బల నిరూపణను కేవలం సభలోనే (ఫ్లోర్ టెస్ట్) చేపట్టాలి. ఫిబ్రవరి 16న జరిగిన పోలీసుల అతిజోక్యంపై ఉన్నత స్థాయి న్యాయ విచారణ జరపాలి. మెజార్టీ సభ్యులపై రాజకీయ కక్షతో పెట్టిన అక్రమ కేసులు, ఒత్తిళ్లను వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే వరకు, క్యాతనపల్లిలో పాలకుల అరాచకాలను ఎండగట్టే వరకు సిపిఐ విశ్రమించదని కలవేన శంకర్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ విజయోత్సవ ర్యాలీ



**చట్టం న్యూస్ రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల జరిగిన మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా 2వ వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసి విజయం సాధించిన పుల్లూరి తిరుమల కళ్యాణ్ సోమవారం విజయోత్సవ సంబరాల ర్యాలీని నిర్వహించారు. స్థానిక సూపర్ బజార్ ఏరియాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జ్యోతి నగర్, తిలక్ నగర్, కనకదుర్గ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలసి వాడవాడల తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ డీజే పాటలకు మహిళలు స్టెప్పులు వేస్తూ సంబరాలలో మునిగితేలారు. బాణాసంచాలు పేలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు.

# పోలీస్ రాష్ట్రస్థాయి క్రీడాల్లో మెడల్ సాధించిన తండ్రి,కొడుకు

**ప్రత్యేకంగా అభినందించిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**



**చట్టం రామకృష్ణాపూర్:** ఇటీవల హైదరాబాద్లో జరిగిన 4వ తెలంగాణ రాష్ట్రస్థాయి స్పోర్ట్ అండ్ గేమ్స్ పోలీస్ మీట్లో రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మొండాల శ్రీనివాస్ అతని కుమారుడు శివకృష్ణ ఇద్దరు కాలేశ్వరం జోన్ తరుపున బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొని బ్రాంచ్ మెడల్ సాధించారు. తండ్రి శ్రీనివాస్ గతంలో కూడా ఏన్నో మెడల్స్ సాధించగా అయన కొడుకు ఆలిండియా పోలీస్ మీట్లో పాల్గొన్నాడు. వీరిద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేకంగా అభినందించి రివార్డ్ ప్రకటించినారు. ప్రస్తుతం తండ్రి భూపాలపల్లి జిల్లాలో హెడ్ కానిస్టేబుల్ గా, తన కుమారుడు కానిస్టేబుల్ గా మంచిరాల లోని క్లూస్ టీం విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిద్దరిన్ని రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియం స్పోర్ట్ క్లబ్ ద్వారా నూనె శ్రీనివాస్, బెల్లం శ్రీనివాస్, సింగరేణి సీనియర్ క్రీడాకారుడు కట్ట ఈశ్వరచారి, చిన్నయ్యలు ప్రత్యేకంగా అభినందించారు

# కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని పరామర్శించిన ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సోమవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల కాంగ్రెస్ నేతలు నిర్వహించిన దాడి ఘటన నేపథ్యంలో ఆయన ఈ సందర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హింసాత్మక చర్యలకు ఎలాంటి స్థానం లేదని స్పష్టం చేశారు. రాజకీయ విభేదాలు సహజమైనవే అయినప్పటికీ, దాడులు మరియు అశాంతికి దారితీసే చర్యలు పూర్తిగా ఖండనీయమని పేర్కొన్నారు. కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆయనకు మరియు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత అని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే ప్రయత్నాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని ధన్‌పాల్ సూర్యనారాయణ తెలిపారు. రాజకీయ వాతావరణం శాంతియుతంగా కొనసాగేందుకు అన్ని వర్గాల నాయకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వర పరిష్కారం చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 106 ఫిర్యాదులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్‌డీఓ శ్రీనివాస్‌లకు విన్నవించారు. అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖాధికారులు నిర్లక్ష్యం చేయకుండా, పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలనే ఉద్దేశంతో శాఖల మధ్య సమన్వయం పెంచి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దిష్ట గడువులో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

# కుమ్మెర గ్రామ బీసీలపై దాడి ఘటనను ఖండించిన బీఎస్పీ

**చట్టం నిర్మల్ ప్రతినిధి :**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బీసీ చాకలి కుటుంబానికి చెందిన మూడు నెలల శిశువు ప్రాణాలు కోల్పోయిన ఘటనను బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటన ఆధిపత్య వర్గాల దాడి ఫలితమని పేర్కొంటూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ జగన్ మోహన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బహుజనుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం బహుజన వర్గాల భద్రత విషయంలో విఫలమైందని ఆరోపించారు. కుమ్మెర గ్రామంలో చోటుచేసుకున్న ఈ దారుణ ఘటనలో పాల్గొన్న వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర హోంశాఖ బాధ్యతలను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలపై స్పందించాలన్నారు. బాధిత కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక సహాయం ప్రకటించి, వారికి భద్రత కల్పించాలని కోరారు. బహుజన సమాజం రాజకీయంగా ఏకమై ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని తెలిపారు. అధికారమే అన్ని సమస్యలకు పరిష్కారమని డా. అంబేద్కర్, కాన్షీరాం పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో జిల్లా మహిళ ఇంచార్జ్ లక్ష్మీ యాదవ్, ఖానాపూర్ అధ్యక్షుడు కోక్కరకారి రాజేష్, ఇంచార్జ్ జోసఫ్ గంగారాం, ప్రధాన కార్యదర్శి సంజయ్, నాయకులు బాబు, ఇర్ఫాన్ పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి -మోత్కూరావు పేట అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం ఉన్నట్టు సమాచారం వెలుగులోకి రావడంతో స్థానికంగా కలకలం రేగింది. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫారెస్ట్ రేంజ్ అధికారులను సంప్రదించి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. మొన్నటి రోజు మోత్కూరావుపేట (చందుర్తి-తొర్తి) అటవీ ప్రాంతంలో పాదముద్రలు గుర్తించినట్టు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఆ పాదముద్రలు పెద్దపులివేనని అనుమానిస్తూ అధికారులు అప్రమత్తమయ్యారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు పరిసర గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోత్కూరావుపేట నుంచి చందుర్తి జంగిల్ రోడ్డుమార్గం గుండా ప్రయాణించే వారు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ అయ్యాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో అటవీ ప్రాంతాల్లోకి వెళ్లడాన్ని నివారించాలని సూచించారు. స్థానిక ప్రజల్లో భయం నెలకొన్న నేపథ్యంలో పరిస్థితిని సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశించారు. గ్రామస్తుల భద్రత దృష్ట్యా సమీప గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పులుల సంచారం ఉన్న ప్రాంతాల్లో రాత్రి వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, పశువులను సురక్షిత ప్రదేశాల్లో కట్టివేయాలని ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికైన కూరగాయల ఉమారాణి రమేష్ దంపతులకు ఘన సన్మానం



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికైన కూరగాయల ఉమారాణి రమేష్ దంపతులను ఆరె కటిక సంఘం తర్పు 2 ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం నగరంలో సాదాసీదాగా కాని గౌరవప్రదంగా జరిగింది. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, ఉమారాణి ఎన్నిక కావడం నిజామాబాద్ నగరానికి గర్వకారణమని పేర్కొన్నారు. నగర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తర్పు అధ్యక్షులు ఎం రాజు, కార్యదర్శి సుధాకర్, కోశాధికారి కిషన్ లాల్, ముఖ్య సలహాదారులు శంఖారామ్, వెంకటేష్, అశోక్, వీరేందర్, బైసా రాజు, బొంబాయి రాజు, శ్రీనివాస్, కిషోర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం సంఘం నాయకులు మేయర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిద్దిపేటలో రాపిడ్ ఆక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్



**చట్టం – సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేటలో ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పేరుమల్ ఆధ్వర్యంలో సోమవారం (23022026) ఉదయం రాపిడ్ ఆక్షన్ ఫోర్స్‌తో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజల్లో భరోసా కల్పించడం, అవమతత పెంపొందించడం లక్ష్యంగా ఈ ర్యాలీ చేపట్టారు. పాత బస్టాండ్ నుంచి సాజిద్‌పురా, నర్సాపూర్ చౌరస్తా, నెహ్రూ పార్క్, లాల్ ఖమాన్, బారైమాం, గద్దబొమ్మ, ముస్తాబాద్ చౌరస్తా, ప్రభుత్వ ఆసుపత్రి, విక్టరీ చౌరస్తా మీదుగా ఓల్డ్ బస్టాండ్ వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో రాపిడ్ ఆక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ కె. నరసప్ప, ఇన్స్పెక్టర్ కకోర్, ఏసీపీ రవీందర్ రెడ్డి, వన్ టౌన్ సీఐ వాసుదేవరావు, టూ టౌన్ సీఐ బి. ఉపేందర్ పాల్గొన్నారు. మొత్తం 52 మంది రాపిడ్ ఆక్షన్ ఫోర్స్ సిబ్బంది మరియు ఇతర పోలీస్ సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ఎప్పుడూ ప్రజలతో ఉన్నారనే సందేశాన్ని ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా తెలియజేశారు.

## స్పెల్లింగ్ బీ పోటీలలో సత్తా చాటిన భార్గవి విద్యా నికేతన్ విద్యార్థులు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో గల భార్గవి విద్యా నికేతన్ విద్యార్థులు విశ్వం ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన స్పెల్లింగ్ బీ పోటీలలో సత్తా చాటారు. సహస్ర, అద్విత, శివత్రిక, రాజేశ్వర్, ఆదర్శ్ తేజ్, రుత్విక్, సుప్రీయ, శ్రీనిధి, రక్షణ, శివసాయి, జోనల్ లెవెల్ కు సెలెక్ట్ అయ్యారని ప్రిన్సిపాల్ పట్వారీ ప్రగతి తెలిపారు. వారిని యాజమాన్యం గోపి కృష్ణ మెమెంటోలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బేయర్ కంపెనీ వారి బికోట వయగో క్షేత్ర ప్రదర్శన



**చట్టం/పరకాల;** గొల్లపల్లి గ్రామం నందు బేయర్ కంపెనీ వారు బికోట నాటిన 15 రోజులప్పుడు మరియు వయగో నాటిన 35 రోజులప్పుడు వాడిన వరి పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది.బికోట మరియు వయగో వాడిన పొలం లో మోగి పురుగు లేకుండా ఉండడం మరియు బలమైన వేరు వ్యవస్థ,అధిక పిలకలు,చేను పచ్చగా ఆరోగ్యంగా ఉండడం డీలర్లు గమనించడం జరిగింది .ఈ కార్యక్రమం లో 50 మంది రిటైలర్లు పాల్గొని బికోట మరియు వయగో యొక్క పనితనం తో మోగి పురుగు ను దీర్ఘ కాలం నివారణ చేయవచ్చని పొలాన్ని చూసి హర్షం వ్యక్తం చేయడం జరిగింది.వారి యొక్క అనుభవాలను ఒకరినొకరు అనుభవాలను పొలం లో చూసి పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేయర్ కంపెనీ మార్కెటింగ్ ఛాంపియన్ విక్రమ్ రెడ్డి , సి. సి. ఎం శివేశ్ రెడ్డి సూపర్వైజర్ శివసాయి మరియుకంపెనీ ప్రతినిధులు కిరణ్, పరమేష్, వెంకటేష్, రమణారెడ్డి, తిరుపతి, ప్రసాద్, వినయ్, రాజశేఖర్, శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.

## నిజామాబాద్ మేయర్ ను సన్మానించిన ముదిరాజ్ సంఘం సభ్యులు



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ మేయర్ గా ఎన్నికైన ముదిరాజ్ ముద్దుబిడ్డ కూరగాయల ఉమారాణి కరాటే రమేష్, వారిని ఆర్మూర్ ముదిరాజ్ సంఘం ఆర్మూర్ పెద్ద బజార్ అధ్యక్షులు బోండ్ల పెద్దలు, రాజారాం నగర్ అధ్యక్షులు జంగిడి పెద్ద భోజన్న, శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ గాజం మచ్చేందర్, ముదిరాజ్ సంఘం సభ్యులు వారి నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సాంబది ఆనంద్, జంగిడి చిన్న భోజన్న, జి.మహేందర్, పి. శ్రీధర్, దత్తు, గోపి, ఎం.జి.రమేష్, సంబది పోశెట్టి, బొంబాయి భోజన్న, భూమన్న పోస్ట్, ఉమర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



**చట్టం/పరకాల ;** వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని జాన్ పాక లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మరియు శానిటేషన్, వాటర్ సప్లయ్ సమస్యలపై స్థానిక కార్పొరేటర్ సుంకరి.మనీషా శివకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జాన్ పాక ప్రాంతంలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ పనులు, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్ణీత గడువులోగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాన్ పాక బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూమిని ఆక్రమించి,బెదిరింపులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి టేక్మాల్ మమత



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** తమ కష్ట కాలంలో నమ్మకంతో కౌలుకు ఇచ్చిన భూమిని తిరిగి ఇవ్వకుండా, బెదిరింపులకు గురిచేస్తున్నారని కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలం బూర్గుల్ గ్రామానికి చెందిన టేక్మాల్ మమత ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆమె అధికారులకు ఫిర్యాదు చేశారు.

**బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం:**

"రెండేళ్ల క్రితం నా భర్త సుధాకర్ ప్రమాదానికి గురైన సమయంలో, కుటుంబ పరిస్థితుల రీత్యా మాకున్న 7 గుంటల భూమిని (సర్వే నంబర్ 654/1/P7) నా చిన్నమ్మ సత్తేల్లి సాయవ్వకు కౌలుకు ఇచ్చాను. పంట పండిన తర్వాత వరి ధాన్యంలో సగం వాటా ఇస్తానని ఆమె ఒప్పందం చేసుకున్నారు. అయితే, నా భర్త మరణించిన తర్వాత మా భూమిని మాకు ఇవ్వమని అడిగితే.. సాయవ్వతో పాటు ఆమె కుమార్తె దుర్గామణి, అల్లుడు సాయిలు నన్ను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. 'భూమి ఇవ్వం, ఏం చేసుకుంటావో చేసుకో' అంటూ బెదిరిస్తున్నారు."నాకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.మా జీవనాధారమైన ఈ 7 గుంటల భూమిని మాకు దక్కేలా చూడాలని,మమ్మల్ని బెదిరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,రెవెన్యూ మరియు పోలీస్ అధికారులను వేడుకుంటున్నాను."అని మమత కన్నీరుమున్నీరయ్యారు.

# ఎన్ని కేసులు పెట్టిన నేను భయపడను

**ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి**



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** ఎన్ని కేసులు పెట్టినా నేను భయపడనని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు.రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల అంశాన్ని తెరపైకి తెచ్చారని అని అన్నారు. కలెక్టరేట్ లో సోమవారం ఆయన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, రెవెన్యూ అధికారులను కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల విషయంలో నిజాలు బయట పెట్టాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**• డిగ్రీ కళాశాల ఆస్తుల విషయంలో...**

డిగ్రీ కళాశాల ఆస్తుల విషయంలో తాను, తన తండ్రి ఏ తప్పు చేయలేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని ఎమ్మెల్యే కేవీఆర్ అన్నారు. నిజాయితీగా ఉన్నవాళ్లకు భయం ఉండదని పేర్కొన్నారు. ప్రభుత్వంలో వాళ్లే ఉన్నారని, రెండు నిమిషాలలో డాక్యుమెంట్స్ తెప్పించే అధికారం ఉందన్నారు. అలాంటపుడు ఈ రచ్చ ఎందుకు.. గొడవ ఎందుకు అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు. 2004 నుంచి 2009 వరకు మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ నాడు ఏమి చేయలేదని, ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారుగా ఉన్న ఆయన సీఎం ద్వారా రికార్డులు తెప్పించుకోవచ్చని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. దీనికి కచ్చితంగా ముగింపు పలుకుతానని తెలిపారు.

**• 263 ఎకరాల్లో......**

'263 ఎకరాల్లో భూమిలో 1964 నుంచి ఇప్పటివరకు ఏ భవనానికి ఎంత స్థలం కేటాయించారు.. ప్రజా ప్రయోజనాల కోసం చేసారా స్వార్థ ప్రయోజనాల కోసం చేసారా అనేది నిగ్గు తేల్చాలని కలెక్టర్ ను కోరాను' అని ఎమ్మెల్యే తెలిపారు. కళాశాల ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా భూ సేకరణ చేయడం వల్లే కామారెడ్డిలో అన్ని రకాల ప్రభుత్వ భవనాలు, కళాశాలలు వచ్చాయని, లేకపోతే కామారెడ్డిలో ఏమి ఉండేవి కాదన్నారు. 200409 వరకు మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డికి తెచ్చే దమ్ము, తెలివి లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఒక్క మండలానికి కూడా మోడల్ పాఠశాల తెలేదని విమర్శించారు.

**• తాను జెడ్పీ చైర్మన్ గా ఉన్నప్పుడు...**

తాను జెడ్పీ చైర్మన్ గా ఉన్నప్పుడు సదాశివనగర్ కు మోడల్ స్కూల్ తెచ్చానని కేవీఆర్ తెలిపారు. కర్షక్ బీఈడీ, ఇంజినీరింగ్ కళాశాల హైదరాబాద్ వెళ్లిపోతే ఏమి చేశాడని షబ్బీర్ ను ప్రశ్నించారు. 8.20 ఎకరాల కళాశాల మైదానం దున్నితే దాని వెనకాల ఉన్నది ఎవరని నిలదీశారు. తెరవెనుక రాజకీయ శక్తులు లేకపోతే ఇతర ప్రాంతం వాళ్లు కళాశాల భూమిపై కన్ను ఎలా వేస్తారన్నారు. ఇప్పటికి కామారెడ్డిలో ఆరుగురు బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారని, తనను లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని ఇంట్లో ఉంచారని, కాంగ్రెస్ వాళ్లను మాత్రం ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. దీనిని బట్టి పోలీసులు ఏం చేస్తున్నారో అర్థం చేసుకోవాలన్నారు. తనకు ప్రాణభయం లేదని, రేపటి నుంచి ప్రాణభయం ఎలా ఉంటుందో వాళ్లకు చూపిస్తానని పేర్కొన్నారు. ఉండేది ఒకరోజు పోయేది ఒకరోజు.. పోయేముందు ఖచ్చితంగా తన వెంట 10 మందిని తీసుకెళ్తానని తెలిపారు.

## రాజీనామా చేయించడానికే వచ్చాం

- **ఎమ్మెల్యే డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారు..**
- **మాటను నిలబెట్టుకోవాలి...**

**ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్**



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** ఎమ్మెల్యే తప్పు ఉందని ఆధారాలతో నిరూపించి రాజీనామా చేయించడానికే కలెక్టరేట్కు వచ్చామని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేణి సందీప్ అన్నారు. కలెక్టర్ ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

*** ఆధారాలతో కలెక్టర్ వద్దకు..**

ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయవద్దని, ఆధారాలు తీసుకుని కలెక్టర్ వద్దకు వస్తే అధికారుల సమక్షంలో చర్చిద్దామని ఎమ్మెల్యే చెప్తే కలెక్టర్ వద్దకు వచ్చామని సందీప్ పేర్కొన్నారు. అధికారుల సమక్షంలో రికార్డులు తీసి గజం భూమి తేడా వచ్చినా స్పీకర్ ఫార్మాట్లో రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే ప్రకటించినట్లు గుర్తు చేశారు. అన్ని డాక్యుమెంట్లు తీసుకుని వస్తే ఎందుకు వచ్చారని కలెక్టర్ అడుగుతున్నారని తెలిపారు. శనివారం కూడా శిశుమందిర్ వద్దకు రావాలని పిలుపునిచ్చినప్పుడు ఎమ్మెల్యే వస్తారని చెప్పినా.. ఏ అధికారికి సమాచారం ఇవ్వలేదని, నేడు కూడా కలెక్టరేట్ లో చర్చకు వస్తున్నట్లు సమాచారం ఇవ్వలేదన్నారు. ఇలా ప్రజలను ఎందుకు తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రశ్నించారు.

*** వెబ్ సైట్ లో సమాచారం ఉంది..**

ఐజీఆర్ఎఫ్ వెబ్ సైట్ లో కళాశాలకు సంబంధించిన 82పేజీలు అన్ని డాక్యుమెంట్స్ అందుబాటులో ఉన్నాయని గతంలో తాము చెప్పిన విషయాన్ని సందీప్ గుర్తు చేశారు. ఎమ్మెల్యే తప్పులను ఎత్తి చూపితే 'భౌతిక దాడులకు పూనుకుంటాం కుక్కలు అంటూ' అన్ పార్లమెంటరీ పదాలు ఎందుకు వాడుతున్నారని, ఎందుకు టెన్షన్ పడుతున్నారని ప్రశ్నించారు. ఆధారాలు తెమ్మంటే తెచ్చామని, ఎమ్మెల్యే రాజీనామా చేయాలని సవాల్ చేశారు. కలెక్టర్ను కలిస్తే విచారణ చేస్తామన్నారని చెప్పినట్లు తెలిపారు. ఈ విషయమై సీఎంను కలిసి విచారణ కమిటీ వేయిస్తామని, ఎమ్మెల్యే అవినీతి ఆరోపణలు నిరూపించి రాజీనామా చేయిస్తామని, కామారెడ్డి పుర ప్రముఖులు, విద్యార్థి సంఘాలతో కలిసి జేఏసీ ఏర్పాటు చేసి కళాశాల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

## కామారెడ్డి చైర్ పర్సన్ గా ఉమారాణి బాధ్యతల స్వీకరణ.. భారీ బందోబస్తు



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉమారాణి సోమవారం బాధ్యతలు తీసుకోనున్నారు. అయితే బీజేపీ, కాంగ్రెస్ మధ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల వివాదం సాగుతుండగా ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఈ కార్యక్రమ నిర్వహణపై ఉత్కంఠ నెలకొంది.

*** 16న ప్రమాణస్వీకారం...**

ఈనెల 16న మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం, ఛైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నిక, వారి ప్రమాణస్వీకారం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. అయితే సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ హాజరు కానున్నారు. అయితే కామారెడ్డి మున్సిపల్ చరిత్రలో ఛైర్మన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మొట్టమొదటి సారిగా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది.

*** మూడురోజులుగా ఉద్రిక్త పరిస్థితులు...**

మూడు రోజులుగా పట్టణంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు భారీబందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా తెలుస్తోంది. మున్సిపల్ ఛైర్పర్సన్ బాధ్యతల స్వీకరణ అనంతరం కార్యాలయ ఆవరణలో సభ నిర్వహణకు ఏర్పాటు చేశారు. దీంతో పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్పీ రాజేష్ చంద్ర మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని పదవి బాధ్యతల స్వీకరణ అనంతరం సభను ఇతర చోట ఏర్పాటు చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. దాంతో సభను సత్య కన్వెన్షన్ హాలుకు మార్చారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడలలో తృతీయ స్థానం జిల్లా విద్యార్థినుల ప్రభంజనం




**చట్టం రెంజల్:** రెండవ ఎడిషన్ సీఎం కప్ నెట్ బాల్ క్రీడలలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని మండల స్థాయిలో వివిధ గ్రామాల పాఠశాలలో నెట్ బాల్ క్రీడాకారులు పాల్గొని పట్టుదలతో, నైపుణ్యం, స్ఫూర్తి ప్రదర్శించి జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థిలను అతి ఉత్సాహం, నైపుణ్యం, పట్టుదల, దృడ సంకల్పంతో రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడలలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించిన రెండో ఎడిషన్ సీఎం కప్ నెట్ బాల్ క్రీడలలో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులలో పాల్గొని రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం కైలాసం చేసుకోవడం అభినందనీయమని నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు కొనియాడారు. ఈ సందర్భంగా నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పాఠశాలలో పి ఈ టి ఉపాధ్యాయులు నేర్పించిన క్రీడలను తూచి తప్పకుండా అవలంబించుకొని మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయికి ఎదగడానికి సహకరించిన మేనేజర్ కుమార్, కోచ్ లను, తృతీయ స్థానం కైవసం చేసుకున్న విద్యార్థినులను అభినందించారు. మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించిన రెండవ ఎడిషన్ సీఎం కప్ నెట్ బాల్ క్రీడలలో తృతీయ స్థానం కైవసం చేసుకోవడం జిల్లాకు గర్వకారణమని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రైతులను పట్టించుకోని మండల వ్యవసాయ అధికారి పై ఆరోపణలు

**కొల్చారం మండలంలో రైతుల ఆగ్రహం**



**చట్టం కొల్చారం :** మెదక్ జిల్లా కొల్చారం మండలంలో మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి పై రైతులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. చట్టానికి విరుద్ధంగా కొంతమంది రైతులతో ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేసి సమాచారం అందిస్తున్నారని, మిగతా రైతులను పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. మండలంలో నిర్వహించే సమావేశాలకు అందరికీ సమాచారం ఇవ్వకుండా కొందరికి మాత్రమే అనుమతి ఇస్తున్నారని రైతులు చెబుతున్నారు. ఈరోజు రంగంపేట రైతు వేదికలో గ్రామాల్లో ఎరువులు, ముఖ్యంగా యూరియా తక్కువ మోతాదులో వాడాలనే అంశంపై సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ, రైతులతో సక్రమంగా మాట్లాడలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పలుమార్లు కార్యాలయానికి వెళ్లినా "మీరు ఎవరో తెలియదు" అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కొంతమంది రైతులు వాపోయారు. వివిధ గ్రామాల రైతులు తెలిపిన వివరాల ప్రకారం, మండల వ్యవసాయ అధికారి గ్రామాలకు రావడం లేదని ఆరోపిస్తున్నారు. యాసంగి సాగుకు సంబంధించి పంటలకు వ్యాధులు వస్తున్నా, ఆకులు ఎర్రబడుతూ ఎండిపోతున్నా అధికారులు స్పందించడం లేదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, అన్నదాతల సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఆరోపణలు అవాస్తవం

- **కాంగ్రెస్ నేతల తీరుపై**

**ఎంపీ అరుణ ఆగ్రహం..**



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లివెంకటరమణారెడ్డి పై వస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పాలమూరు ఎంపీ డి.కే. అరుణ స్పష్టం చేశారు. సోమవారం కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటోందని ఆరోపించారు. కామారెడ్డిలో పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విజయం సాధించిన ఎమ్మెల్యే పై కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని అన్నారు. అధికారిక, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించకుండా మంత్రులు స్వయంగా హాజరవుతున్నారని, కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తనపై కుట్రలు చేస్తోందని ఎంపీ పేర్కొన్నారు.

*** దమ్ముంటే నిరూపించండి...**

కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎమ్మెల్యే ఇంటిపై దాడికి కార్యకర్తలను ప్రేరేపించారని ఆరోపించారు. నిరాధార ఆరోపణలు చేయడం సులభమని, వాటిని రుజువు చేయాలేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "మచ్చలేని నాయకుడికి మచ్చ వేయాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి కార్యాలయానికైనా, కలెక్టర్ కార్యాలయానికైనా లేదా కామారెడ్డి చౌరస్తాకైనా రావచ్చు. ఆరోపణలను నిరూపించాలి." అని ఎమ్మెల్యే సవాల్ విసిరారని తెలిపారు. అనవసర అరెస్టులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? ప్రజాప్రతినిధులు స్వేచ్ఛగా మాట్లాడేందుకు, ప్రజలను కలుసుకోవడానికి కూడా అనుమతి అవసరమా? అని మండిపడ్డారు. కామారెడ్డిలో పోటీ చేసి ఓడిపోయిన తర్వాత కూడా అభివృద్ధి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని అన్నారు. నీతిపరులు, అవినీతిపరులు ఎవరో ప్రజలకు తెలుసని, అందుకే వెంకటరమణారెడ్డిని ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలను నిరూపించాలి లేదా క్షమాపణ చెప్పాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## కామారెడ్డికి ఎల్లో అలర్ట్.. వాతావరణ శాఖ హెచ్చరిక



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. కామారెడ్డి, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, వికారాబాద్, నిజామాబాద్ సంగారెడ్డి జిల్లాల్లో రానున్న రెండు మూడు గంటలు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**• హైదరాబాద్ వాతావరణ శాఖ....**

ఈ మేరకు హైదరాబాద్ బేగంపేట వాతావరణ శాఖ వివరాలు వెల్లడించింది. కామారెడ్డి జిల్లాకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. జిల్లాలో గత అరగంట నుంచి ఉరుములతో కూడిన తేలికపాటి వర్షం కురుస్తోంది. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం మరో రెండు గంటల పాటు ఈ వర్షం కొనసాగే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది.

**• అల్పపీడనం నేపథ్యంలో...**

అల్పపీడనం నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలోనూ వర్షాలు కురిశాయి. ఉదయం కురిసిన వర్షానికి రైతులు ఆగమయ్యారు. బోధన్ నియోజకవర్గం లోని సాలూర తదితర ప్రాంతాల్లో సుమారు 3వేల ఎకరాలకు పైగా శనగపంట సాగు చేశారు. కోతలు పూర్తయ్యి పంటలను ఆరబెట్టిన క్రమంలో సోమవారం ఉదయం కురుసిన వర్షానికి పంట తడిసిపోయింది. వాతావరణ శాఖ ముందుస్తుగా వర్షాలు పడతాయని హెచ్చరించడంతో రైతులు అప్రమత్తమయ్యారు.

## అంగన్వాడి కేంద్రంలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమం



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని చెట్ల తిమ్మాయపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమం నిర్వహించారు. బాలుల దినోత్సవం సందర్భంగా పుట్టిన శిశువులకు నెలరోజుల తోటేళా కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పుట్టిన చిన్నారులకు ఆశీర్వాదాలు అందిస్తూ తల్లిదండ్రులకు బాలికల విద్య, ఆరోగ్యం మరియు సంరక్షణపై అవగాహన కల్పించారు. బాలికలను సమాన హక్కులతో పెంచాలని, వారి భవిష్యత్తుకు కుటుంబ సభ్యులు ప్రోత్సాహం అందించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంషి మనోహర్, ఉప సర్పంచ్ షేక్ సదంహుసేన్, గ్రామ సెక్రటరీ రమేష్, వార్డు సభ్యుడు బోనాల బాలు, అంగన్వాడి టీచర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలికల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# ఓటమి గెలుపుకు నాంది

- మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ .నగేష్
- ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ క్రీడోత్సవాలు

**చట్టం మెదక్ ప్రతినిధి :**




మెదక్ జిల్లా కేంద్రంలోని అవుట్డోర్ స్టేడియం, వెస్లీ క్రీడా మైదానాలలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న సెకండ్ ఎడిషన్ సీఎం కప్ 2025 సాఫ్ట్బాల్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయి. సోమవారం రోజున సాయంత్రం ఔట్డోర్ స్టేడియం, మెదక్ లో రాష్ట్ర స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి సాఫ్ట్బాల్ క్రీడలో గెలుపొందిన క్రీడాకారులకు మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం నగేష్, జిల్లా విద్యాధికారి విజయ మేడం గారు ముఖ్య అతిథులుగా విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రమేష్ గంగాల జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వ్యవహరించారు. ముఖ్య అతిథి నగేష్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానమని ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరింత పట్టుదలతో కష్టపడి క్రీడలలో రాణించేలా కృషి చేయాలని అన్నారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. నాలుగు రోజులపాటు విజయవంతంగా రాష్ట్రస్థాయి క్రీడలను నిర్వహించిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రమేష్ గంగాలను అభినందించారు. రాష్ట్రస్థాయి క్రీడలు ఈనెల 20 నుండి 23 వరకు జరిగాయి. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం సుమారు 6 గంటల వరకు క్రీడలను నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి సుమారుగా 700 మంది క్రీడాకారులు, 30 మంది కోచ్, మేనేజర్లు, 70 మంది వ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి క్రీడలో పాల్గొన్నారు. నాలుగు రోజులపాటు కొనసాగిన సాఫ్ట్బాల్ రాష్ట్ర స్థాయి క్రీడలలో పురుషుల విభాగంలో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానం, హైదరాబాద్ జిల్లా ద్వితీయ స్థానం, జయశంకర్ భూపాలపల్లి తృతీయ స్థానం, మహిళల విభాగంలో నిజామాబాద్ జిల్లా ప్రథమ స్థానం, సిద్దిపేట జిల్లా ద్వితీయ స్థానం, మహబూబ్నగర్ జిల్లా తృతీయ స్థానంలో నిలిచి బహుమతులను అందుకోవడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ శోభన్ బాబు, సాఫ్ట్బాల్ ఇండియా కోచ్ కృష్ణ, అంతర్జాతీయ క్రీడాకారుడు అభిషేక్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, మెదక్ జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరెడ్డి, దేవేందర్ రెడ్డి, చంద్రమోహన్, అశోక్, ప్రభాకర్, మనోహర్, రమేష్, శంకర్, సత్యం, శ్యాం, రవి, సుజాత కుమారి, పద్మ, లతీఫా, కళ్యాణి, విజయ కృష్ణ, ప్రతాప్ సింగ్, శ్రీధర్ రెడ్డి, డి.వై.ఎస్.ఓ. కార్యాలయ సిబ్బంది రాజు, మనీషా, సాయిబాబా, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షకు జక్కాపూర్ విద్యార్థి ఎంపిక



**చట్టం, నారాయణరావుపేట :** ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభా పరీక్షలో టీఎంఆర్ జెడ్పీ హెచ్ఎస్ జక్కాపూర్కు చెందిన విద్యార్థి అశ్విత్ రెడ్డి మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ నెల చివరలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్షలో అశ్విత్ రెడ్డి సిద్దిపేట జిల్లా తరపున పాల్గొననున్నాడు. అతని విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థిని ప్రోత్సహించి మార్గనిర్దేశం చేసిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు అల్లాడి లక్ష్మీనర్సయ్యను, అలాగే ప్రతిభ కనబరిచిన అశ్విత్ రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొమ్మూరి పద్మ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అక్రమ ఇసుక డప్పులపై నిగ ముమ్మరం చేపట్టిన తహసిల్దార్



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం పేపర్ మిల్ గ్రామ సరిహద్దు బోధన్ మండలం హంగార్గా గ్రామంలో విశ్వసనీయ సమాచారం మేరకు అక్రమ ఇసుక డంపులను గుర్తించి రెంజల్ తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ అప్పటికప్పుడే బోధన్ తహసిల్దార్ కు సమాచారాన్ని చేరవేశారు. ఈ సందర్భంగా రెంజల్ తహసిల్దార్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా అరికట్టడానికి ముమ్మరంగా నిఘా ఏర్పాటు చేశారు. అక్రమ ఇసుక రవాణా చేపట్టే కొందరు అక్రమ దారులు రైతులతో కుమ్మక్కై నీలా, పేపర్ మిల్, కందకుర్తి గ్రామాలకు అక్రమ రోడ్డు మార్గాన్ని ఎంచుకొనీ అక్రమ ఇసుక రవాణా చేపడుతున్నట్లు సమాచారం మేరకు నీలా, పేపర్ మిల్, కందకుర్తి గ్రామాలలో రెవెన్యూ సిబ్బందితో పటిష్టమైన నిగ ఏర్పాటు చేపడుతున్నట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేపడుతున్న నిర్వాకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టే లబ్ధిదారులు మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుకను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రావణ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవి

**భాధ్యతలు చేపట్టిన సీమా షెట్కార్**



**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ గా సీమా షెట్కార్, వైస్ చైర్ పర్సన్ గా భాగ్యలక్ష్మి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.నూతన భవనం నిర్మాణం పూర్తి అయ్యేవరకు నూతనంగా నిర్మించిన పాఠశాల భవనంలో కార్యక్రమంలో కొనసాగుతాయని చైర్మన్ తెలిపారు.

**ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తా...**
**చైర్ పర్సన్ సీమా షెట్కార్...**

సోమవారం చైర్మన్ పదవి బాధ్యత లు చేప్పట్టిన అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అభివృద్ధి ధేయంగా పని చేస్తానని, అందరి అభిప్రాయాలను తీసుకొంటామని ఆమె అన్నారు. ప్రతి వార్డు సమస్యలు తెలుసుకొని సమస్యలపై పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ సభ్యులు నౌషా నాయక్ మారుతి పటేల్ కార్తీక సంతోష్ మఠం మానస ధర్పల్లి గంగాధర్, హనుమవ్వ మరియు కమిషనర్ షేక్ హయ్యుమ్ మున్సిపాలిటీ సిబ్బంది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఖలీల్ మఠం సంతప్ప బొమ్మ లక్ష్మణ్ ప్రేమ్ సెట్ రాజు సెట్ తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద మున్సిపాలిటీ నూతన కార్యాలయం ప్రారంభం




**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మున్సిపాలిటీ నూతన పాలకవర్గ చైర్మన్ సీమా షెట్కర్, వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి మరియు కౌన్సిలర్లు కలిసి బిచ్కుంద మున్సిపాలిటీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. అంతేకాకుండా మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కౌన్సిలర్లు అందరం సమిష్టిగా కృషి చేస్తామని ,అభివృద్ధియే మా అందరి ధ్యేయం అని తెలపడం జరిగింది. ప్రజలే మా బలం మా బలగం ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి సాధిస్తామని ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపిస్తామని తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కౌన్సిలర్ మోష నాయక్ మారుతి కౌన్సిలర్ కార్తిక సంతోష్ మరియు భారీ సంఖ్యలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ సీమ రమేష్ సెట్



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం బిచ్కుంద మున్సిపల్ లో సోమవారం నాడు పోస్ట్ ఆఫీస్ దగ్గర గల జలీల్ గారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి కావడంతో మున్సిపల్ చైర్మన్ సీమ రమేష్ సెట్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి మున్సిపల్ కమిషనర్ షేక్ హయుం కౌన్సిలర్ నౌషా నాయక్, ప్రేమ్ సెట్ రాజు సెట్ మాజీ జెడ్పిటిసి నాగనాథ్ సాయిల్ సెట్ కార్ బొమ్మలు బాలకృష్ణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నిజాంపేటలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణి



**చట్టం రామాయంపేట :** మెదక్ జిల్లా నిజాంపేట మండలం నిజాంపేట పట్టణంలో ప్రతి వారం ప్రజావాణిలో భాగంగా కలెక్టర్ నిజాంపేట మండల పరిధిలో సమస్యల ప్రజావాణి లో తెలుసుకుందామని ఈరోజు నిజాంపేట పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ కు ఆయన 10:30 గంటలకు విచ్చేసినారు. ప్రజలు మొండి సమస్యలను ఏ కరువు పెట్టారు, వివరాలు అడుగుతూ ఏకరూపెట్టగా వాడిని తాసిల్దార్ కు ఎలా పరిష్కరించాలి పలు విధాల వాటి పరిష్కార మార్గాలు చూపారు. అలాగే మేకల శివాజీ తన భూమి ఆక్రమణ గుర్రైందని దాన్ని న్యాయంగా నాకు దక్కేటట్లు చేయాలని కలెక్టర్కు విన్నవించారు. దాన్ని ఎలా పరిష్కరించాలో తాసిల్దార్ కు వివరంగా తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ ప్రీతి అజమాయిషి ఎక్కువైతుందని ఆమె ఎంతలా ఉండాలనో అంతలోనే మెదులుకోవాలని ఆయన ఇండైరెక్టుగా సూచించారు. సర్వేరు మసులుకునే తీరు కూడా బాగాలేదని చెప్పారు అందుకొరకు వీరిద్దరి ఆఫీసులో నడవడి మెరుగుపరుచుకోవాలని వారికి సూచించినట్లు వినికిడి. ప్రజావాణి త్వరగా ముగించుకొని తిరిగి వెళ్ళినట్లు చెప్పారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా బేబీ జన్మోత్సవ వేడుకలు



**చట్టం వెల్దుర్తి :** వెల్దుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం బేబీ జన్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశ ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన "బేటీ బచావో బేటీ పడావో" నినాదం భాగంగా ఐసిడిఎస్ రామయంపేట్ సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ గర్భంలోనే శిశువు లింగాన్ని తెలుసుకొని భృణహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు ఇంకా చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. భృణహత్యలను అరికట్టేందుకు ప్రతి ఆడబిడ్డ పుట్టిన సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో జన్మోత్సవ వేడుకలను నిర్వహించడం ద్వారా సమాజంలో అవగాహన పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఆడపిల్ల పుట్టిన కుటుంబాల్లో ఆనందాన్ని పంచి, ఆడబిడ్డ పట్ల గౌరవ భావన పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దేవలత, సావిత్రి, గౌసియా, మంగేశ్వరి, లక్ష్మి, దుర్గ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించిన కానిస్టేబుల్ను అభినందించిన అధికారులు



**చట్టం ధర్పల్లి;** ధర్పల్లి మండల కేంద్రంలోని పిఎస్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న, బి. నరేందర్, ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర నాలుగవ పోలీస్ గేమ్స్ & స్పోర్ట్స్ లో రెజ్లింగ్ గ్రీక్ రోమన్ 75 కేజీల విభాగంలో కాంస్య పథకం, జిమ్నాస్టిక్ విభాగంలో రెండు కాంస్య పథకాలు సాధించడం పట్ల, సోమవారం జిల్లా కేంద్రంలో సిపి. సాయి చైతన్య, ఏసీబీ బీ. ప్రకాష్, ధర్పల్లి పిఎస్ లో సిఐ. బిక్షపతి. అభినందించారు. క్రీడల్లో మరింత రాణించలని వారు ఆకాంక్షించారు. సహచార పోలీసు సిబ్బంది నరేందర్ ను అభినందించారు.

## మోడల్ స్కూల్లో ఘనంగా న్యాయ చైతన్య సదస్సు



**చట్టం శంకరపట్నం :** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారానే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని పలువురు ప్రముఖ న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ కె.ప్రభాకర్ ఆధ్వర్యంలో న్యాయ సారక్షత (లీగల్ అవేర్నెస్) శిబిరాన్ని నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, బాలల రక్షణ చట్టాల గురించి వివరించారు. నేరాల నివారణ: ప్రస్తుత కాలంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తక్కువ సమయంలో, ఖర్చు లేకుండా వివాదాలను పరిష్కరించుకునే లోక్ అదాలత్ విధానం గురించి కె. దేవయ్య, అనిల్ కుమార్ వివరించారు. ఈ శిబిరానికి హాజరైన న్యాయవాదులు బి. శివరామకృష్ణ, జి. వెంకట కుమార్ మాట్లాడుతూ.. చట్టపరమైన జ్ఞానం అనేది కేవలం కోర్టులకే పరిమితం కాదని, అది వ్యక్తిత్వ వికాసానికి పునాది అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా విస్మరించకూడదని సూచించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు. విద్యతో పాటు న్యాయ విజ్ఞానం విద్యార్థులకు దిక్సూచిలా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ సందేహాలను న్యాయవాదుల ద్వారా నివృత్తి చేసుకున్న విద్యార్థులు, ఈ శిబిరం తమకెంతో ఉపయోగకరంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చట్టం మద్నూర్;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలో సార్వజనిక శివ జన్మోత్సవ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి మహోత్సవంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరాసాయిలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్. డాక్టర్ బండి వార్ చెవుల వార్ హనుమాన్లు తడగూర్ సర్పంచ్ ఈరన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## తాడికల్ రైతు వేదికలో వార్డు సభ్యుల శిక్షణ ప్రారంభం




**చట్టం శంకరపట్నం :** శంకరపట్నం మండలం తాడికల్ రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. పంచాయతీరాజ్ చట్టం2018 పై అవగాహన కల్పించే లక్ష్యంతో ఎంపీఓ ప్రభాకర్ అధ్యక్షతన ఈ 'జనరల్ ఓరియంటేషన్' శిక్షణను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ,నేటి నుండి ఈ నెల 27వ తేదీ వరకు మొదటి విడత శిక్షణ కొత్తగట్టు, గొల్లపల్లి, లింగాపూర్, మెట్పల్లి, కేశవపట్నం, వంకాయగూడెం, తాడికల్, ఇప్పలపల్లి, అంబాలాపూర్, కరీంపేట, చింతగుట్ట, ఏరడపల్లి గ్రామాలకు శిక్షణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహం ప్రతిష్టాపనకు స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేత



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలంలో సోమవారం శివాజీ యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సాటాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు స్థలం కేటాయించలని సాటాపూర్ గ్రామ సర్పంచ్ లచ్చవార్ సుహాసిని నితిన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ హిందు సామ్రాట్ అఖండ భారత వీర యోధుడు, హిందు ఆత్మగౌరవం మధ్య జన్మించి స్వరాజ్యాన్ని సృష్టించిన మహా నుభావుడని కొనియాడారు. స్వభిమానం, సాహసానికి, ప్రత్యేకంగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం నేటి యువతకు మార్గదర్శకమని గుర్తు చేశారు. పిన్న వయసులో మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి హిందు స్వరాజ్యాన్ని స్థాపించిన వీరుడని కొనియాడారు. సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించడంలో సుముఖంగా ఉన్న గ్రామ సర్పంచ్ లచ్చవార్ సుహాసిని నితిన్ లను శివాజీ యూత్ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లచ్చవార్ సుహసిని నితిన్, ఓబీసెల్ మండల అధ్యక్షులు నితిన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, శివాజీ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులున్నారు.


## గంజాయి కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**చట్టం బోథ్ :** బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కొనుగోలు, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. గత సంవత్సరం 29092025న విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు చర్యలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై బోథ్ పోలీస్ స్టేషన్లో Cr.No.174/2025 U/S 8(b) r/w 20(a), 20(b)(ii)(A) NDPS Act-1985 కింద కేసు నమోదు చేశారు. విచారణలో నిందితులు గత సంవత్సరం నుండి గంజాయి కొనుగోలు చేసి వినియోగించడంతో పాటు కొంతమేర అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ మంజూరైంది.

**నిందితుల వివరాలు:**

జాధవ్ సాయినాథ్ (41), తండ్రి బాబారావు, హంపోలిబి గ్రామం, భైంసా మండలం, నిర్మల్ జిల్లా. బనియా గోవింద్ (40), తండ్రి హరిచంద్, రామ్నగర్ గ్రామం, బోథ్ మండలం.ఇదే కేసులో ప్రధాన నిందితుడిని గత సంవత్సరం అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని బోథ్ సి.ఐ డి. గురుస్వామి సూచించారు.

## రజక కుటుంబంపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి – 24 గంటల రిలే దీక్ష



**చట్టం మెదక్ ప్రతినిధి :** నాగర్కర్నూల్ జిల్లా కొమ్మెరలో శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక కుటుంబంపై జరిగిన దాడిలో రెండు నెలల బాలిక ప్రాణాలు కోల్పోయిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు 24 గంటల రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రజక కుటుంబానికి చెందిన చంద్రకళ కుటుంబం స్వామి దర్శనం చేసుకుని వెళ్తుండగా నిర్వాహకులు అడ్డుకున్నారని తెలిపారు. ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించగా కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ దాడి చేసి, చిన్నారిని కాలితో తన్నడం వల్ల బాలిక మృతి చెందినట్లు ఆరోపించారు.ఈ ఘటనలో ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉండ్యాల శ్రీనివాసరెడ్డి, తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డిపై హత్య కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నిందితులను సామాజికంగా బహిష్కరించాలన్నారు. ఇక కేసు నమోదు చేయడంలో పక్షపాత ధోరణి అవలంబిస్తున్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా సీఐ బాధితుల పక్షాన స్పందించకుండా నిందితుల తరఫున మాట్లాడినట్లు ఆరోపిస్తూ, సంబంధిత అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. బాధిత చంద్రకళ కుటుంబానికి ప్రభుత్వం రూ. 20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంక్షేమ సంఘం నాయకులు బస్వారాజు శంకర్, జాలిగాం శంకర్, ఉప్పరపల్లి రాజయ్య, తిరుపతి, మహిళా సంఘం నాయకులు లక్ష్మి, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయాన్ని సందర్శించిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసరలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయాన్ని సోమవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరిపల్లి నంద కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తికి జిల్లా పోలీసులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ఆలయ అధికారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం చేసి ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రత్యేక అక్షరాభ్యాస మండపంలో ప్రధానార్చకులు సంజీవ్ పూజారి ఆధ్వర్యంలో కుంకుమార్చన సహా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడిలో వేద పండితుల వేదమంత్రాల నడుమ మహామంగళహారతి నిర్వహించగా, ప్రధానార్చకులు అమ్మవారి హారతి, తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం న్యాయమూర్తి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో భైంసా ప్రథమ శ్రేణి కోర్టు న్యాయమూర్తి దేవేందర్ బాబు, ఏఎస్పీ రాజేష్ మీనా, బాసర తహసీల్దార్ పవన్ చంద్ర, సీఐ కిరణ్, ఆలయ ఏఈఓ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు. దర్శనానంతరం దేవేందర్ బాబు న్యాయమూర్తి కుటుంబ సభ్యులకు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ప్రతిమను బహూకరించారు.

## రెండు నెలల పసికందును చంపిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి : ఆర్టీఐ జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు గౌడ్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** నాగర్ కర్నులు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబంపై దాడిచేసి, పసికందును చంపిన హంతకులను వెంటనే అరెస్టు చేయాలనిచట్టపరమైన చర్యలు తీసుకోవాలని యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కో కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు కులవివక్షకు గురైన చాకలి కుటుంబం, అగ్రకుల బలుపుకు, రెండు నెలల పసికందు ప్రాణాన్నీ బలిగొన్నారని ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. ప్రపంచం సాంకేతిక పరిజ్ఞానంతో దూసుకుపోతుంటే కుమ్మెర గ్రామంలో దేవుని గుడిలోకి వస్తావా, మా దేవుని దర్శించుకుంటావా, సాకలి దాన అంటూ, దుర్భషలాడి, చిత్రహింసలు పెట్టి, రెండు నెలల పసి గుడ్డును కసాయి కాలుతో తన్నితే క్షణంలో అక్కడే ప్రాణం విడిచిన పసిబిడ్డ తనువు చాలించిందన్నారు. దాడికి పాల్పడ్డ దోషులను కఠినంగాశిక్షించేదాకా వామపక్షాలు, బిసి, దళిత బహుజన సంఘాలు, ప్రజా సంఘాలు, మానవతావాదులు ఏకం కావాలని పిలుపునిచ్చారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## ప్రశంసా పత్రం అందుకున్న కమిషనర్ గోపు గంగాధర్



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలో గల పురపాలక సంఘం ఆధ్వర్యంలో భీంగల్ రెండో మున్సిపల్ సాధారణ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా స్థానిక మునిసిపల్ లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ కు జ్ఞాపిక ప్రశంసాపత్రం మరియు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసేనందుకుగాను కమిషనర్ ను అభినందించారు. తోటి ఉద్యోగులు కూడా అభినందనలు తెలిపారు. వారికి గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు అర్హత సాధించిన విద్యార్థులు




**చట్టం: నారాయణరావుపేట :** ఈరోజు ప్రకటించిన ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో పిఎం శ్రీ జిల్లాపరిషత్ జక్కాపూర్ చెందిన 9 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు అర్హత సాధించినారు. పాఠశాల నుంచి 9 మంది విద్యార్థులు ఎన్నిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మూరి పద్మ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు నిర్విరామంగా కృషిచేసి ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులను అభినందించారు. గత ఆరు సంవత్సరాల నుండి ఎన్ఎంఎంఎస్ లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న జక్కాపూర్ ఉపాధ్యాయ బృందాన్ని పలువురు ప్రజాప్రతినిధులు విద్యాభిమానులు అభినందించారు. వీరికి ప్రతి సంవత్సరం 12000 రూపాయలు ఉపకార వేతనం నాలుగు సంవత్సరాల పాటు అందుకోవడం జరుగుతుందని తెలిపారు.

## చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలకు త్వరలో పరిష్కారం



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలోని చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను త్వరలోనే పూర్తిగా పరిష్కరిస్తామని సర్పంచ్ హాంసి, మనోహర్ తెలిపారు. సోమవారం విద్యుత్ శాఖ లైన్మెన్ యాదగిరితో కలిసి గ్రామంలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలు, పాత స్తంభాల పరిస్థితి వంటి అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అవసరమైన చోట్ల కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించారు. వినియోగదారులు, రైతులు, గ్రామ ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపారు. గ్రామంలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు పంపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సద్గాం హాస్సేన్, వార్డు సభ్యుడు బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం త్వరగా అందజేయండి : ఎమ్మెల్యే జారే



**చట్టం అశ్వారావుపేట :** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హైదరాబాద్ సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) విభాగాన్ని సందర్శించారు. తమ నియోజకవర్గమైన అశ్వారావుపేట పరిధిలోని ఐదు మండలాలకు చెందిన అనారోగ్య బాధితులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బిల్లులను ఆర్థిక సహాయం కోసం సంబంధిత అధికారులకు అందజేశారు. మొత్తం 270 మందికి సంబంధించిన బిల్లులను అందజేసి బాధిత కుటుంబాలకు త్వరితగతిన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యలతో, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేయటమే కాకుండా ఎల్వోసి రూపంలో అత్యవసర సమయంలో ఖరీదైన సర్జరీలు కూడ ఉచితంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.

## రామగుండం ట్రాఫిక్ పోలీస్ – “అరైవ్ అలైవ్ 2026 కార్యక్రమం




**చట్టం రామగుండం :** రామగుండం ట్రాఫిక్ పోలీస్ - “అరైవ్ అలైవ్ 2026” రహదారి భద్రత మరియు నియమాలు పాటించుట 2వ దశ, రాష్ట్రవ్యాప్తంగా 22 022026 నుండి 28022026 వరకు నిర్వహించారు. మన రామగుండం కమిషనరేట్ పరిధిలో రహదారి భద్రతను పెంపొందించడానికి, కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక బి పవరాజ్ ఏరియా లో లారీ డ్రైవర్లు కుసి.హెచ్. శ్రీనివాస్ ట్రాఫిక్ ఏసీపి, లేన్ నియమాలు & ఓవర్‌టేకింగ్.ఓవర్ టేకింగ్ కేవలం కుడి వైపు నుంచే అనుమతి, ఎడమ వైపు నుండి ఓవర్‌టేకింగ్ పూర్తిగా నిషేధం. నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎప్పుడూ రహదారి ఎడమ వైపునే ప్రయాణించాలి. పై అంశాలకు సంబంధించి స్పష్టమైన అవగాహనను హెవీ వెహికల్ డ్రైవర్స్ కు, ఆటో డ్రైవర్స్ కు మరియు స్కూల్ బస్ డ్రైవర్లకు బి.రాజేశ్వర్ రావు, ఇన్స్పెక్టర్, రామగుండం ట్రాఫిక్ మరియు G. హరి శేఖర్, మరియు N. రామరాజు ఎస్ఐ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రామగుండం, సిబ్బంది పాల్గొన్నారు.

## యువకులకు క్రికెట్ కిట్ అందించిన గ్రామ సర్పంచ్



**చట్టం నసురుల్లాబాద్ :** కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం లింగంపల్లి తండా గ్రామ సర్పంచ్ కేతావత్ శ్యామ్ గ్రామ యువకులకు యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, గ్రామ యువకులకు ఆయన క్రికెట్ కిట్ గ్రామ పెద్దల సమక్షంలో యువకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉద్దేశంతో క్రికెట్ కిట్ గ్రామ యువకులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేస్తాం



**చట్టం హైదరాబాద్:** సిద్దిపేట జిల్లా అకన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టు పనులను త్వరలో పూర్తి చేస్తామని సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. పనుల పురోగతికి అడ్డుగా ఉన్న చట్టపరమైన అవాంతరాలన్నింటినీ అధిగమిస్తామని వివరించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై సోమవారం మరో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్షించారు. క్షేత్రస్థాయి సమస్యలను ఇరిగేషన్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ 1.6 లక్షల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టు పనులు పర్యావరణ అనుమతులతోపాటు న్యాయపరమైన చికులు ఏర్పడటంతో మందగించాయని వివరించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా భూసేకరణ నిధుల మంజూరుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉన్నదని, జూన్ 2కు ముందే ఆ ప్రక్రియను పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని కరీంనగర్, జనగామ, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. సమీక్షలో నీటిపారుదల శాఖ సలహాదారుడు ఆదిత్యనాథ్ దాస్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఆర్‌ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఈఎన్సీ జనరల్ రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖని నుండి రాష్ట్ర రాజధానికి చేరిన పోలీస్ న్యాయవాదుల గొడవలు

**న్యాయవాదులపై నాలుగవసారి సీఐ దౌర్జన్య దహనకాండ**

**చట్టం రామగుండం :**




గోదావరిఖని వన్టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తన గన్మెన్తో కలిసి ఈనెల 10వ తారీఖు మార్క్పురి తిలక్ న్యాయవాదిపై జరిగిన దాడి నిరసనగా గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలను గోదావరిఖని కోర్టు ముందు చేపట్టి విధులను బహిష్కరించి కొనసాగిస్తున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని కోర్టులో లాయర్ గా కొనసాగుతున్న మార్క్పూర్ తిలక్ గోదావరిఖని వన్టౌన్ సిఐ కింద్రసేనారెడ్డి అకారణంగా బయట పట్టుకొని నాన్న దుర్భాషలాడమే కాక అడిగిన వారిని కూడా న్యాయవ్యవస్థను కించపరిచేలా మాట్లాడిన తీరుపై బార్ అసోసియేషన్ గట్టిగా స్పందించింది. ఈ విషయమై ఎంత దూరమైనా వెళ్దామని అసోసియేషన్ నాయకత్వం ఈనెల 11 నుండి పోరాటాన్ని రోజుకో తరహాలో చేపట్టి కొనసాగిస్తుంది. ఈ విషయంలో లాయర్స్ యూనియన్ గోదావరిఖని పట్టణ కమిటీ సీఐ పైన తగు చర్య తీసుకునే అంతవరకు సస్పెండ్ చేయడమా లేక ట్రాన్స్ఫర్ చేయడమా ఏదో ఒకటి చేసే వరకు ఉద్యమాన్ని ఇలాగే కొనసాగిస్తామని విధులను బహిష్కరించి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో గోదావరిఖని ఏసిపి స్పందించి విచారణ చేపట్టారు ఆ విచారణలో గోదావరిఖని పట్టణ కమిటీ న్యాయవాదుల సంఘం సీఐని సస్పెండ్ చేసి బదిలీ చేసే వరకు ఎట్టి పరిస్థితుల్లో వెనుకాడేది లేదంటూ కచ్చితంగా అభిప్రాయం వ్యక్తం చేయడం కాకుండా రాష్ట్ర డిజిపి కి హైకోర్టు ధర్మాసనానికి ఫిర్యాదు చేస్తామన్నట్లు కూడా వారు తెలిపారు.దీంతో సదర్ ఎంక్వైరీ ఏసిపి చేసేది ఏమి లేక రామగుండం సిపి ఉన్నతాధికారి తో మాట్లాడి చెప్తామని దాటవేసి పోయారు తప్ప ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం.ఈ రెండు రోజుల ఉద్యమాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి కి గోదావరిఖని పట్టణ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సీఐ ఇంద్రసేనారెడ్డిని అతని గన్మెన్ ను సస్పెండ్ చేసే వరకు సశేమిర ఒప్పుకోమంటూ ఇది న్యాయవ్యవస్థకు అన్యాయం జరిగిన తీరని అవమానంగా భావిస్తున్నామని వారు పాత్రికేయులతో చెప్పారు. ఇలా జరుగుతే సామాన్య మానవుడికి చట్టం ముసుగులో ఉన్న ఇంద్రసేనారెడ్డి తన వాగ్దాటి తన బెదిరింపులు తన హెచ్చరికలు తన నియంతృత్వ ధోరణులు ఎలా సహకరిస్తాయో ఒకసారి పోలీసు ఉన్నత యంత్రాంగం ఆలోచించాలని న్యాయవాదులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు ఈ న్యాయవాదుల ఉద్యమానికి స్పందన లేకుండా ఏదో మొక్కుబడిగా వచ్చి విచారణ పేరు తోటి మాట్లాడి పోతున్నారే తప్ప సరైన నిర్ణయం తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారని దీని వెనుక రాజకీయ పలుకుబడి ఉందా లేదా పోలీస్ అధికారుల నిర్లక్ష్యం ఉందా అంతు పట్టడం లేదంటూ సీనియర్ న్యాయవాదులు మేధావులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.11వ తారీకు నుండి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ మద్దతు తెలియజేస్తూ, రానున్న కాలంలో ధర్నాలు, రాస్తారోకోలు, ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ పరిణామం ఎటు పోతుందో తెలియని రీతిలో కార్మిక క్షేత్రంలో రోజుకు ఒక రకమైన చర్చ కొనసాగుతుంది. ఈ చర్చకు తెరపడాలి అంటే వన్టౌన్ సీఐ పైన బదిలీ వేటైనా ఉండాలి లేదా సస్పెండ్ అయిన ఉండాలని పరిస్థితి కనిపిస్తుంది.

## పసిపాప ప్రాణాలు తీసిన నిందితులను బహిరంగంగా ఉరితీయాలి!




**శంకరపట్నంలో రజక సంఘం ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో.. దిష్టిబొమ్మ దగ్ధం**

**చట్టం శంకరపట్నం :** నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో రజక కులస్తులను దేవాలయంలోకి రాకుండా అడ్డుకొని, ఓ పసిపాప ప్రాణాలు తీయడానికి కారణమైన దోషులను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేస్తూ సోమవారం శంకరపట్నం మండల రజక సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో పాటు దోషుల దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి మాట్లాడుతూ,దారుణం జరిగి ఐదు రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. పసిపాప మృతికి కారణమైన సర్పంచ్‌తో పాటు ఇతర అగ్రవర్ణ దోషులపై ఇప్పటివరకు కేసులు నమోదు చేయకపోవడం వెనుక పలు అనుమానాలు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే 24 గంటల్లోపు దోషులను కఠినంగా శిక్షించాలి. లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా, కుల సంఘాలను ఏకం చేసి రాష్ట్రవ్యాప్త బందుకు పిలుపునిస్తామన్నారు.

**మద్దతుగా నిలిచిన రాజకీయ పార్టీలు**

ఈ ఆందోళన కార్యక్రమానికి పలు పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. హుజురాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,బిసి ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,పాల్గొని బాధితులకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకారులను రోడ్డు పక్కకు తప్పించి, ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నాంపల్లి శంకర్, కల్లెపెల్లి క్రాంతి కుమార్, రాసమల్ల శ్రీనివాస్, కిరణ్, ఆదిత్య, కిషన్, సాయిలు, ఎల్లయ్య, మహేష్, సమ్మయ్య, కనుకయ్య, శ్రీనివాస్, కుమార్‌తో పాటు దొంగల రాములు, మోరె శ్రీనివాస్, బొంగోని అభిలాష్, సారయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు గుడ్ న్యూస్.. "అభయహస్తం" అమలుకు హైకోర్టు ఆదేశాలు



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** తెలంగాణ ఉద్యమకారులకు గుడ్ న్యూస్.. “అభయహస్తం” అమలుకు హైకోర్టు ఆదేశాలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు సంబంధించి “అభయహస్తం” పథకం అమలు విషయంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇళ్ల స్థలం, నెలకు సుమారు ₹25,000 పెన్షన్, అలాగే ఇతర సంక్షేమ ప్రయోజనాలు అందించాలని ప్రకటించింది. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత ఈ హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపిస్తూ పలువురు ఉద్యమకారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ నిర్వహించిన ధర్మాసనం ప్రభుత్వానికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టులో జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. కోర్టు ప్రభుత్వాన్ని 8 వారాల్లోగా అర్హులైన ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలు, అలాగే ఎన్నికల హామీ మేరకు నెలవారీ పెన్షన్ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. హామీలు అమలు చేయడంలో ఆలస్యం ఎందుకు జరుగుతోందో వివరించాలని, కొందరికి మాత్రమే ప్రయోజనాలు ఇచ్చినట్లయితే దాని ప్రమాణాలు ఏమిటో తెలియజేయాలని కూడా కోర్టు సూచించింది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకపోతే ప్రజల నమ్మకం దెబ్బతింటుంది” అని కోర్టు స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు తెలంగాణ ఉద్యమకారులకు పెద్ద ఊరటగా మారాయి. ఇప్పటివరకు అమలు విషయంలో స్పష్టత లేకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుండగా, ఇప్పుడు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుని స్పష్టమైన జీవో జారీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వచ్చే 8 వారాల్లో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

## ఆన్‌లైన్ యూరియా విధానం రైతులకు భారం

**పట్టా పాస్‌బుక్ ద్వారా నేరుగా సరఫరా చేయాలి : ఆర్ఎస్‌పీ**



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కన్వీనర్ కటారి రాములు మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న ఆన్‌లైన్ యూరియా పంపిణీ విధానం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నిరక్షరాస్యులు, సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు ఆన్‌లైన్ విధానాన్ని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నారని తెలిపారు. యూరియా కొనుగోలు సమయంలో స్టాక్ లేకపోవడం, సర్వర్ సమస్యలు తలెత్తడం వల్ల రైతులు గంటల తరబడి ఎరువుల దుకాణాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని చెప్పారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొంతమంది దళారులు అదనపు చార్జీలు వసూలు చేస్తూ, యూరియాతో పాటు లిక్విడ్ ఎరువులు కొనాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. యూరియా కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అక్రమాలకు పాల్పడుతున్న దళారులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి పట్టా పాస్‌బుక్ ఆధారంగా రైతులకు నేరుగా యూరియా సంచులు అందించే విధానాన్ని అమలు చేయాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ఎరువులు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ల నరేష్, గోపాల్ సింగ్ ఠాగూర్, నగేష్ పాల్గొన్నారు.

## భార్య ను వేదించిన భర్త, అత్తకు జైలు శిక్ష

- రూ. 11000 జరిమానా విధించిన కోర్టు
- మహిళా పోలీస్ స్టేషన్ సీఐ బి సరోజ



భార్యను వేదించిన భర్తకు ఒక సంవత్సర కాలం పాటు జైలు శిక్ష, 11000 రూపాయలు జరిమానా విదిస్తూ పరిగి జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్. శిల్పా తీర్పు వెల్లడించినారని వికారాబాద్ జిల్లా మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి. సరోజ తెలిపారు.వివరాలలోకి వెళితే తేదీ 19.01.2016 రోజున మేడిపల్లి కలాన్ గ్రామం పూడూర్ మండలానికి చెందిన అర్ఫాన్ ఖటోన్ మహిళా పోలీసు స్టేషన్ కు వచ్చి తన భర్త అగు మొయిన్ పాషా మరియు అతని తల్లి అగు రహీమ బేగం ఇద్దరు కలిసి తనను అదనపు వరకట్నం కోసం తనను మానసికముగా శారీరకముగా వేదించి కొట్టి ఇంట్లో నుండి, వెల్లగొట్టినారని ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ ఎం.రేణుకా రెడ్డి, సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కౌన్సెలింగ్ నిర్వహించిన పిదప కేసును నమోదు చేసి విచారణ జరిపి నేరస్తుల మీద చార్జ్ షీట్ ను ఫైల్ చేసి పరిగి కోర్ట్ నందు సమర్పించగా, పరిగి మెజిస్ట్రేట్ కేసు యొక్క పూర్వపరాలు పరిశీలించిన పిదప నేరస్తుల ఇద్దరికీ ఒక సంవత్సర కాలం పాటు జైలు శిక్ష రూ. 11000 రూపాయలు జరిమానా విదిస్తూ సోమవారం నాడు తీర్పు వెల్లడించినారు. ఇట్టి కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సమీన బేగం వ్యవహరించారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఎం.రేణుకా రెడ్డి, సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కేసు నమోదు చేసి సాక్షులను విచారించి నేరస్తులను అరెస్టు చేసి చార్జ్ షీట్ ను ఫైల్ చేయడం జరిగింది. నేరస్తునికి శిక్ష పడేవిధముగా పని చేసిన కోర్ట్ డ్యూటి కానిస్టేబుల్ జి. నరేంధర్ రెడ్డి లను మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి. సరోజ అబినంధించినారు.

## అవినీతి రహిత పాలన అందించాలి

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** కామారెడ్డి పట్టణ ప్రజలకు అవినీతి రహిత పాలన అందించాలని కొత్తగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నూతన చైర్ పర్సన్ గా ఎన్నికైన ఇప్ప ఉమారాణి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీ సురేష్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

*** కామారెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ కాబోతోంది...**

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కామారెడ్డి మున్సిపాలిటీలో లక్షకు పైగా ఓటర్లు పెరిగారని, రాబోయే ఐదేళ్లలో కామారెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ కాబోతుందన్నారు. కామారెడ్డి ప్రజలు తమపై నమ్మకంతో గెలిపించారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ముందుకువెళ్తూ కామారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేయాలని చైర్ పర్సన్కు సూచించారు. వచ్చే వేసవి కాలంలో పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

*** నిధుల కొరత లేకుండా చూస్తాం...**

కామారెడ్డికి ఎలాంటి నిధులు కొరత లేకుండా సీఎంతో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కారం చేయడానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు. ఎంపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున నిధులకు కొరత లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వర్ని మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన పోచారం




**చట్టం న్యూస్ మోస్రా వర్ని;** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

**అభివృద్ధి కార్యక్రమాల వివరాలు**

45 లక్షల రూపాయలతో కోటయ్య క్యాంప్ గ్రామ సంస్కార్ భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణం కొరకు భూమి పూజ 33 లక్షల రూపాయలతో కోటయ్య క్యాంప్ గ్రామం బాలికల హాస్టల్ లో అదనపు గదుల నిర్మాణం కొరకు భూమి పూజ 50 లక్షల రూపాయలతో కోటయ్య క్యాంప్ గ్రామం తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల గదులకు కరెంట్ వైరింగ్ మరమత్తు పనులు మరియు 4 అదనపు గదుల నిర్మాణం కొరకు భూమి పూజ 21 లక్షల రూపాయలతో కోటయ్య క్యాంప్ గ్రామం తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాల నుండి R&B రహదారి వరకు CC రోడ్డు నిర్మాణ పనుల కొరకు భూమి పూజ 10 లక్షల రూపాయలతో SN పురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డైనింగ్ హాల్ నిర్మాణం కొరకు భూమి పూజ 12 లక్షల రూపాయలతో SN పురం గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణం కొరకు భూమి పూజ ఈ అభివృద్ధి కార్యక్రమాలలో వర్ని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కులకర్ణి సురేష్ బాబా తో పాటు వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి హాజరైన ఆవుల రాజిరెడ్డి



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ మండలం కొండాపూర్ శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంటిలో అడుగు పెట్టిన ప్రతి కుటుంబం ఆనందంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి అర్హులైన కుటుంబానికి అందాలని అన్నారు. అనంతరం నర్సాపూర్ మండలం రామచంద్రపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి వారి కల్యాణోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
మంగళవారం
24.2.2026


# సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదులను స్వీకరించిన అదనపు జిల్లా ఎస్పీ ఎస్. మహేందర్**

**చట్టం మెదక్ ప్రతినిధి :**

మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్పీ ఎస్. మహేందర్ ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు, వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను అదనపు ఎస్పీకి నేరుగా వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో అదనపు ఎస్పీ వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అందిన పిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్హెచ్ఓలతో ఫోన్లో మాట్లాడి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని, పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరుగుతోందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.



## నాగర్ కర్నూల్లో రజక కుటుంబం పై దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి




**చట్టం సిద్దిపేట, ప్రతినిధి :** నాగర్ కర్నూల్ మండలం పరిధిలో జరిగిన కుమ్మెర మల్లన్న జాతరలో దైవ దర్శనానికి వెళ్లిన రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని దాడి చేసి పసి పాప మృతికి కారణం అయినా నిర్వాహకులు తుకారాం రెడ్డి సహా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఘటనపై వెంటనే కేసు నమోదు చేసి బాధ్యులందరిని అరెస్ట్ చేయాలన్నారు . ఈ సందర్భంగా సిద్దిపేటలో రజక సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట పాత బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ నిరసన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ, మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబంపై దాడి చేయడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారి మృతికి కారణమైన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే బీసీలు ఏకమై తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలను పార్టీలకు అతీతంగా ఖండించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు దుర్గయ్య, భూంపల్లి శ్రీహరి, భూంపల్లి కనకరాజు, భూంపల్లి లింగస్వామి, భూంపల్లి శ్రీనివాస్, భూంపల్లి వైకుంఠం,కోడూరి నరేష్ నారాయణరావుపేట శ్రీనివాస్, చెవిటి యాదగిరి, చెవిటి శ్యామ్, చెవిటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్తరోడాలో రోడ్డు భద్రతపై అవగాహన



**చట్టం, తానూర్ :** నిర్మల్ జిల్లా తాను రు మండలం పరిధిలోని బెల్తారోడా గ్రామంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద, తానూర్ మండల ఎస్సై జుబేర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ద్విచక్ర త్రి చక్ర పలు వాహనదారులను ఉద్దేశించి, రెండవ దశ arrive ఆలివ్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల బైంసా ఎస్పీ రాజేష్ మీనా ముధోల్ సిఐ రవీందర్ నాయక్ ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఐ జుబేర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన ఒరిజినల్ ధ్రువపత్రాలు కలిగి ఉండాలని కారు మోటారు నడిపేవారు బెల్టును ధరించి అదే విధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తో పాటు సంబంధిత పత్రాలు త్రి చక్ర వాహనదారులు యూనిఫామ్ ధరించి వానాలు నడపలని ముఖ్యంగా మద్యం సేవించి నడిపితే తగిన జర మనతో పాటు జైలు శిక్ష ఉంటుందని ఎవరు కూడా మద్యం సేవించి ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అదే విధంగా ముఖ్యంగా యువత గుట్కా మట్కా మద్యపానానికి బానిసై రోడ్డు ప్రమాదంలో యువతనే ట్రాఫిక్ ను నియంత్రించి అతిక్రమంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని మద్యపానాన్ని విడనాడి మంచి మార్గాన్ని ఎంచుకొని ప్రతి ఒక్కరు మద్యపాన నిషేధిత లకు బానిసకు విముక్తి కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు తమ మార్గాలను దిశనిర్దేశం చేసుకుంటూ రోడ్డుపై చూపించిన గీతలను దాటకుండా తమ మార్గాలు పెంచుకొని వానలు నడుపుతే సరళంగా వెళ్లే మార్గం ఉంటుందని రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తూ పోలీసులను అందిస్తున్న సూచనలను గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు వాహనదారులు గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్జీయూకేటీ ట్రిబుల్ ఐ టి సిబ్బందికి ఆర్థిక సహాయం



**చట్టం, బాసర :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర ట్రిబుల్ ఐటీ లో మెకానికల్ డిపార్ట్మెంట్లో గెస్ట్ స్టాఫ్ గా పనిచేస్తున్న ధనంజయ్ గత 20 రోజుల క్రితం ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి పడి తీవ్రమైన గాయాలకు లోనయ్యారు. ఈయన బాసర ట్రిబుల్ ఐటీ లో మెకానికల్ డిపార్ట్మెంట్లో గెస్ట్ స్టాఫ్ గా పని చేస్తున్నారు. 12 రోజులపాటు నిజామాబాద్ లో ఆసుపత్రిలో చికిత్స పొంది రెండు రోజుల క్రితం డిశ్చార్జ్ అయి సొంత గ్రామం ఓని కి వచ్చిన సందర్భంగా ట్రిబుల్ ఐటీ లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ బృందం అతనిని పరామర్శించి తమ తరపున చిన్న ఆర్థిక సహాయం 35 వేల రూపాయలను అందించడం జరిగింది. పూర్తిగా విశ్రాంతి తీసుకొని తొందరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షులు ఉల్లెంగ ముత్యం, ప్రధాన కార్యదర్శి బైరు రాజేష్, కోటగిరి కృష్ణ, దాసరి రాజు, బాధావత్ నవీన్, బైరం శ్రీనివాస్, లతోపాటు ఓని మాజీ సర్పంచ్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల్లో మాస్ కాపీంగును అరికట్టాలి

**పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల యజమాన్యాలపై చర్యలు చేపట్టాలి. జిల్లాలో మార్కుల కోసం ర్యాంకుల కోసం మాస్ కాపింగుకు పాల్పడడానికి ప్రైవేట్ కార్పొరేట్ యజమాన్యాలు కొన్ని పరీక్షల సెంటర్స్ తో కుమ్మక్కవుతున్నారని, జిల్లాలో మాస్ కాపీంగ్ జరగకుండా చూడాలని సోమవారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్ మాట్లాడుతూ... కొన్ని కార్పొరేట్ కళాశాలలు అయితే దేశంలో ఎక్కడో ఒక ర్యాంకు వస్తే అది జిల్లాల ప్రచారం చేస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నారు ఇలాంటివి విధానాన్ని అరికట్టాలని, జిల్లాలో పేరు పొందిన కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల యజమాన్యాలు పాస్ కాపింగుకు పాల్పడడానికి కొన్ని పరీక్ష సెంటర్స్ తో కుమ్మక్కవుతున్నారని అన్నారు. అదేవిధంగా జిల్లాలో పూర్తిగా ఫీజు కట్టలేని అనేకమంది పేద విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా పరీక్ష సమయంలో మానసికంగా ఇబ్బందుల గురిచేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పరీక్షలు సజావుగా జరగడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు అంతకుముందు ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారికి ప్రత్యేక వినతి పత్రాన్ని కూడా అందజేశారు.

## 303 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**చట్టం, కుబీర్ :** కుభీర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 162 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా బైంసా మండలంలోని కూడా అర్హులైన 141 షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను రబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆడబిడ్డల వివాహాల సందర్భంగా తల్లిదండ్రులకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ పనుల శ్రీకారం చుట్టిన మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో సోమవారం ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ ప్రజలు దోమలు, క్రిమి కీటకాలతో అనారోగ్య బారిన పడకుండా ముందస్తు చర్యలో భాగంగా ఉట్ పల్లి గ్రామానికి చెందిన 15 మంది తాత్కాలిక సిబ్బందితో గ్రామంలోని వాడ వాడకు డ్రైనేజీలు శుభ్రపరచే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, సాటపూర్ గ్రామ సర్పంచ్ లచ్చవార్ సుహాసిని నితిన్ మాట్లాడుతూ. ఎన్నికల ప్రచారంలో భాగంగా చెత్త చెదారం తో నిండిన డ్రైనేజీలను పరిశీలించి చలించి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలో భాగంగా పాలకవర్గ సహకారంతో డ్రైనేజీ పనులను చేపట్టామని తెలిపారు. గ్రామంలో సమస్యలను ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బంది దృష్టికి చేర్చి సమస్యలు సత్వరమే పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, సాటాపూర్ గ్రామ సర్పంచ్ లచ్చ వార్ సువాసిని నితిన్, ఓబిసెల్ మండల అధ్యక్షులు లచ్చవార్ నితిన్, వార్డ్ సభ్యులు కోసం గంగాధర్, దండు అనిల్, దెబ్బడా రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, జూనియర్ అసిస్టెంట్ గిరి, రాజశేఖర్, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## మహిళ సంఘ భవనానికి ఎమ్మెల్యే భూమి పూజ



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని సిద్ధూర్, టాక్లి, లింగా గ్రామలలో నూతన మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ నిర్వహించి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్యా రంగం, మహిళా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు మహిళా సంఘ సభ్యులు సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లేనివారికి ఇవ్వండి ఇండ్లు – ఇందిరమ్మ ఇళ్లపై కొల్చారం మండలంలో ఆవేదన

**చట్టం కొల్చారం :**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ, గ్రామ స్థాయిలో వాటి అమలు కనిపించడం లేదని కొల్చారం మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్నా, హామీలు పూర్తిగా అమలు కాలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిజంగా ఇల్లు లేని పేదలకు గృహాలు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికే మంజూరు చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మండలంలోని పలువురు పేద కుటుంబాలు ఇప్పటికీ పూరిగుడిసెల్లోనే జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. పై అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. మారుమూల గ్రామం కావడంతో తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి తర్వాత విస్మరిస్తున్నారని బాధితులు చెబుతున్నారు. పదేళ్లుగా గుడిసెల పరిస్థితి మారలేదని వారు పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని గ్రామంలోని రైతులు మరియు నిరుపేద కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. జిల్లాలో ఇప్పటికీ పూరిగుడిసెల్లో ప్రజలు నివసించడం ఆందోళనకరమని, అధికారులు స్పందించి పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**చట్టం, ముధోల్ :**

నిర్మల్ జిల్లా ముధోల్ మండల పరిధిలోని అష్ట గ్రామంలో సోమవారం అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణా పథకం కింద మంజూరైన గృహాల పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. సౌడాజి, సాయ రెడ్డి, పేరుతో మంజూరైన ఇళ్ల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్, ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన కుటుంబాలకు గృహ సదుపాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యలను గ్రామ ప్రజలను అడిగి తెలుసుకుని దశలవారీగా సమస్యలు తీర్చే విధంగా చూస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, కరోబరి భోజ రెడ్డి, హారిక, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

## ఇసుక అనుమతుల కోసం ట్రాక్టర్ యజమానుల ధర్నా



**చట్టం కోటగిరి / పోతంగల్:** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని మంజీరా శివారు నుంచి ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ట్రాక్టర్ యజమానులు సోమవారం రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ ఇసుక వాహనం యాప్లో పోతంగల్ ఇసుక పాయింట్ చూపించకపోవడంతో ఇసుక రవాణా నిలిచిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్ యజమానుల ప్రకారం, మంజీరా నది నుంచి అనుమతి పొంది ఇసుక రవాణా చేసి జీవనోపాధి పొందుతున్నామని, ఫైనాన్స్పై ట్రాక్టర్లు కొనుగోలు చేసి ఇతర మండలాలకు ఇసుక సరఫరా చేస్తున్నామని తెలిపారు. అయితే గత రెండు నెలలుగా అనుమతులు నిలిచిపోవడంతో వాయిదాలు చెల్లించలేక, కుటుంబాలను పోషించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. పోతంగల్ ఇసుక పాయింట్ను ఇసుక వాహనం యాప్లో వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, తమకు రవాణా అనుమతులు ఇవ్వాలని ట్రాక్టర్ యజమానులు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగాధర్కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యజమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## "అరైవ్ అలైవ్ – 2026"లో భాగంగా జిల్లావ్యాప్తంగా లేన్ డిసిప్లిన్ డ్రైవ్



**చట్టం నిర్మల్ ప్రతినిధి :** రోడ్డు భద్రత అందరి బాధ్యత అని పునరుద్ఘాటిస్తూ రెండవ దశ "అరైవ్ అలైవ్ - 2026" కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా "లేన్ డిసిప్లిన్ డ్రైవ్ దినం" నిర్వహించారు. ప్రజల ప్రాణ భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని చేపట్టిన ఈ కార్యక్రమం రెండవ రోజున ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు కొనసాగాయి. ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించి, తప్పుగా ఓవర్టేకింగ్ చేస్తున్న వాహనదారులను గుర్తించి అవగాహన కల్పించారు. ఎడమ లేన్లోనే వాహనం నడపాల్సిన ట్రాఫిక్ నియమాన్ని కచ్చితంగా అమలు చేయించారు. లేన్ క్రమశిక్షణ పాటించకపోవడం వల్ల సంభవించే ప్రమాదాలపై వాహనదారులకు వివరణ ఇచ్చారు. నిర్లక్ష్య డ్రైవింగ్, వేగ నియంత్రణ లోపం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. రహదారి భద్రత అందరి బాధ్యత అనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. రోడ్డు ప్రమాదాల తగ్గింపే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చని పోలీసులు తెలిపారు. జిల్లా ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి సహకరించాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలు, వసతి గృహాలు తనికి చేస్తూ ఉండాలని తెలిపారు. వేసవి కాలం సమీపిస్తున్నందున విద్యార్థులకు నీటి సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల మౌళిక సదుపాయాల కల్పన పనులు, మరమ్మత్తులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, అంగన్వాడి భవన నిర్మాణ పనులు, మండల ప్రత్యేక అధికారులు పరిశీలిస్తూ, నిర్మాణాల ప్రగతి, నాణ్యత పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, జెడ్పీ సీఈవో శంకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి



**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ... రాబోయే గోదావరి నది పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఇదివరకే సంబంధిత అధికారులు అందరితో, పుష్కరాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించినట్లు వివరించారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం, పుష్కర ఘాట్ వద్దకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, దానికి తగ్గట్టుగానే ఏర్పాట్లను చేస్తామని చెప్పారు. ప్రతి పుష్కర ఘాట్ వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఘాట్ ల నిర్మాణం, నీటి వసతి, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ వీసీలో డిపిఓ శ్రీనివాస్, నీటిపారుదల ఈఈ అనిల్, జెడ్పీ సీఈవో గోవింద్, ఈఈ ఆర్ డబ్ల్యుఎస్ సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com